ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003
ఉదయం ★ ★
Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110152

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం. వరకు		
కంటాక్టు	కాలం అం. 15	4-00
(100 అం. 12 నెలలు	,,	8-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ ఆధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 1 సంచిక: 325 :: సికిందరాబాద్, 30-8-1961 బుధవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

పంజాబీ సుబా ఏర్పరచరాదన్న నిర్ణయానికి తిరుగు లేదు

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ విస్పష్ట ప్రకటన

అకాలీ ఉద్యమం కేవలం మత సంబంధమైనదని వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 29

పంజాబీసుబా స్థాపనకు అంగీకరించిరాదని ప్రభుత్వం అన్ని విషయాలను అతిజాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే నిర్ణయించినదని, ఆ నిర్ణయానికి తిరుగులేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

"మా నిర్ణయాన్ని మార్చివేయగల అవకాశాలు ఉద్భవిస్తాయనికాని భవిష్యత్తులో కొన్నేళ్ల తర్వాత ఏంజరుగుతుందనే విషయం నేను చెప్పజాలను. కొత్త పరిణామాలు వస్తాయనికాని నేను భావించటం లేదు" అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు.

పంజాబీసుబా సమస్యపై సభలో చర్చకు సమాధానమిస్తున్న ప్రధాని ప్రస్తుతం నిరాహారదీక్షలో ఉన్న మాస్టర్ తారాసింగ్, స్వామీ రామేశ్వరానంద్ యోగిరాజ్ నూర్యదేవ్ మురుగిని దీక్షవిరమించవలసిందిగా కోరారు.

"నిరాహారదీక్షలను గుర్తించబోము"

ఏ సమస్యను పరిష్కరించటానికైనా నిరాహార దీక్షలనుపటసమ్మతమైన మార్గాలుగా గుర్తింపజాలమని "నేను విస్పష్టం చేయదలచాను" అని ఆయన ప్రకటించారు. ఈ నిరాహారదీక్ష ఏవోకొన్ని లక్ష్యాలను సాధించటంలో విజయవంతమైనదనే అభిప్రాయమే ప్రజలను కలిగిన విషయంలో ఇక భారతదేశంలో అల్లరికి అంతు ఉండదని ప్రతిసమస్య పై ఎవడోఒకడు నిరాహార దీక్ష ప్రారంభించగలడని ప్రధాని అన్నారు.

ఆంధ్ర రాష్ట్రాన్ని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసినందువల్లనే ఏర్పరచటం జరుగలేదని, ఆంధ్ర స్థావనకు నిర్ణయం అంతకు చాలాకాలం క్రితమే గైకొనబడినదని ప్రధాని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

నిరాహారదీక్షను ప్రారంభించవద్దని తాము తారాసింగ్‌ను కోరామని ప్రధాని తెలిపారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల స్థాపనకు అనలంబించిన భాషా ప్రయుక్త రాష్ట్ర సూత్రం అకాలీలకే కాకుండా వారి మిత్రులకు కూడా వర్తిస్తుందన్న వాదాన్ని ప్రధాని తిరస్కరించారు. పంజాబీసుబా వివాదం కేవలం మత సంబంధమైనదేనని ప్రధాని అన్నారు.

ఈ సమస్యపై చర్చకు మొదట్లో రెండు గంటలే కేటాయించారు. కాని తర్వాత మరో రెండు గంటల పాటు చర్చను పొడిగించారు.

నేటి చర్చలో డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ కూడా మాట్లాడారు. హిందు-సిక్కు ఐక్యత దృష్ట్యా నిరాహార దీక్ష విరమించాలని ఆయన తారాసింగ్‌కు విజ్ఞప్తిచేశారు.

పంజాబ్ పరిస్థితిపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 29

పంజాబ్ పరిస్థితిపై రాజ్యసభ రేపు మధ్యాహ్నం చర్చజరుపుతుంది.

పరిష్కారం అగోచరం

అమృతసర్, ఆగస్టు 29

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించి 15రోజులు గడిచినప్పటికీ పంజాబీసుబా సమస్య పరిష్కార మయ్యే సూచనలేమీ కానరావటం లేదు

అకాలీదళం ప్రతినిధి ఒకరు ఈ రోజు సాయంకాలం విలేఖరులతో ముచ్చటిస్తూ. "ఇంకా సంప్రదింపులు కొనసాగించటానికి ఎంత మాత్రం అవకాశం లేదు" అని అన్నారు.

చార్‌కమాన్‌లో రెండువరోజుహర్తాళ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29

చార్‌కమాన్ ప్రాంతంలో కొన్ని అనుమతి లేకుండా అక్రమించి చేసిన నిర్మాణాలను కూల్చివేయటంలో నగరపాలక సంఘం తొందర పాటుగా వ్యవహరించి నందుకు నిన్నటి రోజు పోలీసులు లాఠీచార్జి చేసినందుకూ నిరసనగా, ఆ ప్రాంత నగల వరకులు మరుబాలు మూసివేసి నేడు కూడా హర్తాళ్ చేశారు. గుర్తించాలని వీరు అన్నారు.

స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. ఎన్. శాస్త్రి పోలీసుల చర్యను విమర్శిస్తూ ఒక ప్రకటన చేశారు.

పంజాబ్ పరిస్థితిపై రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ ఆగస్టు 29

పంజాబ్ పరిస్థితిపై రాజ్యసభ రేపు మధ్యాహ్నం చర్చజరుపుతుంది.

పరిష్కారం అగోచరం

అమృతసర్, ఆగస్టు 29

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష ప్రారంభించి 15రోజులు గడిచినప్పటికీ పంజాబీసుబా సమస్య పరిష్కార మయ్యే సూచనలేమీ కానరావటం లేదు

అకాలీదళం ప్రతినిధి ఒకరు ఈ రోజు సాయంకాలం విలేఖరులతో ముచ్చటిస్తూ. "ఇంకా సంప్రదింపులు కొనసాగించటానికి ఎంత మాత్రం అవకాశం లేదు" అని అన్నారు.

చార్‌కమాన్‌లో రెండువరోజుహర్తాళ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29

చార్‌కమాన్ ప్రాంతంలో కొన్ని అనుమతి లేకుండా అక్రమించి చేసిన నిర్మాణాలను కూల్చివేయటంలో నగరపాలక సంఘం తొందర పాటుగా వ్యవహరించి నందుకు నిన్నటి రోజు పోలీసులు లాఠీచార్జి చేసినందుకూ నిరసనగా, ఆ ప్రాంత నగల వరకులు మరుబాలు మూసివేసి నేడు కూడా హర్తాళ్ చేశారు. గుర్తించాలని వీరు అన్నారు.

స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. ఎన్. శాస్త్రి పోలీసుల చర్యను విమర్శిస్తూ ఒక ప్రకటన చేశారు.

కాచీగూడ స్టేషను సబ్ పోస్టాఫీసు

హైదరాబాద్, ఆగస్టు 29

ఉత్తరాలు మొదలైనవి వాటి చిరునామా దారుల శీఘ్రంగా బట్వాడా అవడానికి వీలుగా కాచిగూడ సబ్ పోస్టాఫీసును 1961 సెప్టెంబరు 1 వ తేదీ నుంచి బట్వాడా ఆఫీసుగా మార్చబడానికి నిశ్చయించారు. కొత్త ఆఫీసు "హైదరాబాద్-27" అని తపాలా బట్వాడా జోనల్ సంఖ్యను అవ్వబడినది. దీని క్రిందికి యీ దిగువ ప్రాంతాలు వస్తాయి.

బడేచావడి ఇసామియా బజారు, మెయిన్ బస్తీ, ఆజంగల్లీ, కాచిగూడ పర్వతాలపేట, చప్పల్ బజారు, బర్కత్‌పూర (పోర్ట్) బర్కత్‌పూర రైల్వే క్వార్టర్లు, ఆజంజాహీ మిల్ కంగం పల్లి, యాదవవీధి రోడ్డు, రవిఇండస్ట్రియల్ కాలనీలో కొత్త భవనాలు.

బెల్గ్రేడ్ సమావేశం ప్రాముఖ్యం

డాక్టర్ సుకర్నో వివరణ

కరాచీ ఆగస్టు 29

బెల్‌గ్రేడ్‌లో జరుగబోయే తటస్థ రాజ్యాల సమావేశం మూడవకూటమి స్థావనకు జరగటం లేదని ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టరు సుకర్నో పత్రికా ప్రతినిధులతో నేడిక్కడ అన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం బెల్‌గ్రేడ్ వెళ్తూ ఆయన ఇక్కడ దిగారు

ప్రతి ఒక్కరూ అశించే స్వయం నిర్ణయాధికార హక్కు ప్రాముఖ్యాన్ని ఈ సమావేశంలో వివరిస్తారట.

ఆఫ్రో ఆసియా రాజ్యాల సమావేశం జరపటానికి అందరూ అంగీకరించారనీ, అది ఎప్పుడు ఎక్కడ జరగాలనేదే నిర్ణయం కాలేదనీ డాక్టరు సుకర్నో తెలిపారు

పాకిస్తాన్ పరిశ్రమల, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి జనరల్ డబ్ల్యు. ఎ బర్కీని తమ దేశానికి ఆహ్వానించినట్లు డాక్టరు సుకర్నో అన్నారు.

సోవియట్ తీరంలో విదేశీ జలాంతర్గాములు

ప్రతీకారానికి రష్యాసన్నాహాలు

మాస్కో, ఆగస్టు 29

సోవియట్ సముద్రాలలో విదేశీ జలాంతర్గాములు పొరలకి గస్తీచర్యలు జరుపుతున్నాయని రష్యా ప్రభుత్వం ప్రకటించింది. ఇలా సోవియట్ జలపరిధి నతిక్రమించి వచ్చే జలాంతర్గాములపై ప్రతీకారచర్యలు గైకొనవలసిందిగా సోవియట్ ప్రభుత్వం రక్షణ శాఖకు ఆదేశించినట్లు టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

గయలో కలరావల్ల 1187 మంది మృతి

గయ ఆగస్టు 29

గయ జిల్లాలో గత మూడు నెలలో కలరావల్ల 1187 మంది ప్రాణాలు కోల్పోయారు.

బెర్లిన్ సమస్యపై రష్యాతో పాశ్చాత్య రాష్ట్రాల చర్చలు

త్వరలో సంభవమని అమెరికా విదేశాంగమంత్రి రస్క్ సూచన

న్యూయార్క్, ఆగస్టు 29

బెర్లిన్ సమస్యపై రష్యాతో చర్చలు జరుగుతాయని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఐతే యీ చర్చలు ఎప్పుడు, ఎక్కడ ఏ పరిస్థితిలో జరిగేదీ వారు వివరించలేదు.

బెర్లిన్ సమస్య సమితి సర్వసభ్య సమావేశంలోగూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నదంటూ యీ లోగానే ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య సంప్రదింపులు జరుగవచ్చునన్నారు.

సమితి కార్యదర్శి హామర్‌షెల్డుతోను సమితిలో అమెరికా ప్రతినిధి అడ్లాయిస్టీవన్‌సన్‌లతో రెండుగంటలపేపు చర్చలు జరిపిన అనంతరం వృత్తిగా విలేఖరులతో మాట్లాడుతూ రస్క్ పై విషయాలు తెల్పారు. అనంతరం తిరిగి ప్రత్యేకంగా స్టీవన్‌సన్‌తో రస్క్ విడిగా గూడా సంప్రదింపులు జరిపారు.

సమస్య బాగా రేపుతూ దేశ రాజ్యాలు యీ సమస్యపై తమ తమలో జాగ్రత్త సంప్రదింపులు జరుపుకుంటూండటం అవసరమనీ శ్రీ రస్క్ నూచించారు ఈ సమస్యను జాగ్రత్తగా ఎదుర్కొనకపోతే పరిస్థితి మరింతగా విషమించే ప్రమాదం గూడా ఉన్నదని రస్క్ అన్నారు.

పరిస్థితి యింకా విషమించి, సంఘర్షణకే దారితీసే సూచనలు ఉండేటయితే, ఐక్యరాజ్యసమితియే యీ వ్యవహారాన్ని పరిశీలించుటకు గడంగవచ్చునన్నారు

వెంటనే బెర్లిన్ సమస్యపై సంప్రదింపులు ప్రారంభం కాకపోతే "మారణహోమం" ఏర్పడవచ్చునని హెచ్చరించిన పశ్చిమబెర్లిన్ విదేశాంగమంత్రి వక్రీకటనపై శ్రీ రస్క్ వ్యాఖ్యానించదలచలేదు. కాని సంప్రదింపులు జరుగగలవనే ఆశాభావాన్ని మాత్రం వారు వెలిబుచ్చారు.

సిరిమావో బెల్గ్రేడ్ ప్రయాణం

కొలంబో ఆగస్టు 28

ఏకూటమిలోను చేరని రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనటానికిగాను సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార్ నాయకే నేడిక్కడి నుంచి బెల్గ్రేడ్ ప్రయాణమైనట్లు వెళ్ళారు.

పశ్చిమదేశాంగ మంత్రుల సమావేశం

వాషింగ్టన్ ఆగస్టు 29

వచ్చే సెప్టెంబర్ 19 వ తేదీన ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ సమావేశం జరగటానికి ముందే పశ్చిమ అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల సమావేశం జరపాలని అంగీకారం కుదిరినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

తేదీ స్థలం విషయంలో ఇంకా నిర్ణయం గైకొనలేదు.

లావోస్‌లో విదేశ సేనల ప్రవేశంపై నిషేధం

జెనీవాసభలో సోవియట్ ప్రతిపాదనకు అంగీకారం

జెనీవా, ఆగస్టు 29

లావోస్‌లోకి విదేశ సేనలను ప్రవేశపెట్టడాన్ని నిషేధించే విషయంపై సోవియట్ యూనియన్ తీసుకువచ్చినటి మాత్ర రాజీ ప్రతిపాదనను సమర్థన రాజ్యాల కాంగ్రెస్ సభ నేడు అంగీకరించింది.

హనోయ్, ఆగస్టు 29

రేపు సాయంకాలం వరకూ అంతర్జాతీయ పరిశీలకులు పరిశీలించిన మేరకు వారు వ్యక్తపరచిన అభిప్రాయాలు వినబడుతున్నట్లు హనోయ్ వాతావరణశాఖ ప్రకటిస్తున్నది.

ధరల కంట్రోలు బోర్డు స్థాపన

తృతీయ ప్రణాళికపై రాజ్య సభ చర్చ సమయంలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

తృతీయ ప్రణాళికపై రాజ్య సభలో నేడు కూడా చర్చ జరిగినప్పుడు అన్ని పక్షాలసభ్యులు ధరలు పెరిగి ప్రణాళికా లక్ష్యాలు దెబ్బతినే ప్రమాదాన్ని గురించి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

ధరలను అదుపులో పెట్టాలని, రవాణా సౌకర్యాల కొరత, విద్యుచ్ఛక్తి కొరతవల్ల పారిశ్రామిక కార్యక్రమం తలక్రిందులవకుండా చూడాలని వారు కోరారు.

డాక్టర్ హెచ్. ఎస్. ముంజ్రా (స్వ) అత్యవసర వస్తువుల ధరలను ఆదుపులో పెటడానికి ధరల కంట్రోలు బోర్డును స్థాపించాలని సూచించారు మాజీ కార్మిక మంత్రి శ్రీ ఖండూభాయి దేశాయ్ (కాం) అభివృద్ధిపాదనను బలపరచారు. శ్రీ ఎ. డి. మణి (స్వ) అవినీతికి అస్కారం లేని వాతావరణంలోనే ధరల కంట్రోలు బోర్డు పనిచేయగలుతుందని అన్నారు. శ్రీ మణి శ్రీ గురుపాదస్వామి (పి. ఎస్. పి.) ధరల సమస్య పట్ల ప్రణాళికలో తగు శ్రద్ధ వహించబడలేదని అన్నారు.

ప్రణాళికా వ్యయం అత్యాశకు పోతున్నట్లుగా లేదనే విషయంపై మొత్తం మీద అంతా ఏకీభావాన్ని వ్యక్తపరిచారు. అయితే దానిని సమర్థవంతంగా అమలు పరచాలని, విదేశీ మారక ద్రవ్యం విషయంలో కాని, రవాణా సౌకర్యాలవిషయంలో కాని వ్యతిరేకత ఏర్పడకుండా చేయాలని సభ్యులు నొక్కి చెప్పారు.

రాష్ట్రపతితో నేపాల్ రాజు భేటీ

న్యూఢిల్లీ ఆగస్టు 29

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యోగక్షేమాలను విచారించటానికిగాను నేపాల్ రాజదంపతులు నేటి మధ్యాహ్నం ఆయనను కలుసుకొన్నారు. వారు రాష్ట్రపతితో పిచ్చాపాటి మాట్లాడుతూ కొంత సేపు గడిపారు.

రాజదంపతుల గౌరవార్థం ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు విందు చేశారు. ఈ విందుకు బర్మా ప్రధాని ఉను కూడా గౌరవ అతిథిగా ఆహ్వానింపబడినారు.

మేయర్ రామమూర్తి ప్రాయోపవేశం

చార్‌కమాన్ సంఘటనలో గాయపడినవారిపట్ల సానుభూతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 29

న్యాయబద్ధంగాని ఆక్రమణల తొలగించేందుకు చార్‌కమాన్ ప్రాంతంలో నిన్న నగరపాలక సిబ్బంది యత్నించిన సందర్భంలో గుల్జార్ హౌస్ వద్ద జరిగిన సంఘర్షణలో గాయపడినవారిపట్ల సానుభూతి సూచకంగా నగర మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు నేడు ఉపవాసదీక్ష సాగించారు.

ఆ ప్రాంతంవారికి బల్లలతో తాత్కాలికంగా నిర్మాణాలు చేసుకోవటానికి నగరపాలక సంఘం అనుమతించిందనీ, అందుకు విరుద్ధంగా వారు శాశ్వతనిర్మాణాలు చేసుకున్నారని నగర మేయర్ తెలియజేశారు

పోలీసులు ముందుగా హెచ్చరిక చేయకుండా లాఠీచార్జి చేశారనీ, బాధితులు నగరపాలక సంఘానికి పన్నుకట్టే వారవటం కారణంగా వారిపట్ల తమకుగల సానుభూతి కారణంగా నేడు ఒక్కరోజు మాత్రం ఉపవాసం చేస్తున్నామని మేయర్ వివరించారు.

గాయపడిన వారందరికులు తమ పక్షాన్ని కూడా పరిశీలిస్తారనీ ఆశిస్తున్నట్లు శ్రీ నాయుడు తమ సిబ్బంది చేసిన పని బలవంతపు పనిపుండగా, అందుకు వ్యతిరేకంగా ఉపవాసం చేయటం సముచితంగాదని. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపట్ల ఆయనకు సానుభూతి ఉన్నట్లయితే మేయర్ పదవికి రాజీనామా ఇచ్చి వారిని బలపరచగలనని తర్వాతనే జరగవలసి వున్నదనీ, మేయర్ అన్నారు. ప్రస్తుతం అమలులోవున్న చట్టం ప్రకారం తమకు నిలువుదల చేసే అధికారాలు లేవనీ కూడా తెల్పారు. నగర యింజనీరుకు తమ అవకాశం టెలిఫోన్ ద్వారా తెలిపినప్పటికీ, అతడు ఖాతరు చేయలేదని శ్రీ రామమూర్తి నాయుడు తెలియజేశారు.

మేయర్ ఉపవాసంపై నిశిత విమర్శ

నగరపాలక సిబ్బంది, పోలీసులూ తమ విధ్యుక్త ధర్మాన్ని సరచేయన్నూ గాయపడ్డారు కాబట్టి శ్రీ నాయుడు తమ సిబ్బంది చేసిన పని బలవంతపు పనిపుండగా, అందుకు వ్యతిరేకంగా ఉపవాసం చేయటం సముచితంగాదని. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపట్ల ఆయనకు సానుభూతి ఉన్నట్లయితే మేయర్ పదవికి రాజీనామా ఇచ్చి వారిని బలపరచగలనని సరిగా ఆయన తర్వాతనే జరగవలసి వున్నదనీ, మేయర్ అన్నారు. ప్రస్తుతం అమలులోవున్న చట్టం ప్రకారం తమకు నిలువుదల చేసే అధికారాలు లేవనీ కూడా తెల్పారు. నగర యింజనీరుకు తమ అవకాశం టెలిఫోన్ ద్వారా తెలిపినప్పటికీ, అతడు ఖాతరు చేయలేదని శ్రీ రామమూర్తి నాయుడు తెలియజేశారు.

హిందుస్థాన్ కర్మాగారంలో చౌకగా నౌకల నిర్మాణం

డీసెల్ ఇంజన్లు, ఇతర పరికరాలు స్థానికంగా లభిసే ధరి ఇంకా తగే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నౌకలు చవుకగా తయారౌతున్నాయనీ, విదేశీనౌకా నిర్మాణంతో పోలిస్తే అమెరికాలో కంటే గూడా ఇక్కడ చవుకగా నౌకానిర్మాణం అవుతున్నదని రవాణాశాఖ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు లోక్ సభలో తెల్పారు.

ఇండియాలో తయారయ్యే యీ నౌకల ధర ఇటలీ ఫ్రాన్సు నౌకల ధరతో పాటుగనే ఉన్నదన్నారు ఒక్క ఇంగ్లండు మాత్రమే ఇండియా కంటే నౌకా నిర్మాణం కాస్త చవుకగా వున్నదన్నారు.

నౌకా నిర్మాణ వ్యయం హెచ్చుతగ్గులు అనేక విషయాలపై ఆధారపడివుంటాయి ఉక్కు యంత్రాలు యంత్రపరికరాలు ప్రస్తుతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. విదేశాల నుంచి ఉక్కు దిగుమతి తగ్గించుకోకుండా, స్వదేశంలోని ఉక్కు కర్మాగారాల నుంచి యీ నౌకా నిర్మాణానికి అవసరమైన ఉక్కులభించి డీసెల్ యింజన్లు స్థానికంగానే తయారైతే ధర యింకా తగ్గే అవకాశం ఉన్నదన్నారు.

నౌకా నిర్మాణ పరిశ్రమలో వాడే యంత్ర భాగాలు పెట్రోలియం పరుకు దేశంలోనే లభించేందుకు వీలుగా స్థానిక పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహమిస్తుందన్నారు.

తెలంగాణా ఉద్యోగాలలో ప్రాంతేతరుల నియామకం

ప్రభుత్వప్రతినిధి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 29

తెలంగాణా ప్రాంతంలో ప్రాంతేతరుల అధీనంలో ఉన్న సుమారు 1200 ఉద్యోగాలలో సగానికి పైగా ఇప్పుడు ఈ ప్రాంతీయులను నియమించటం జరిగింది.

ఈ విషయాన్ని విలేకరులకు తెల్పుతూ ఒక ప్రభుత్వ ప్రతినిధి మొత్తం 1500 తెలంగాణా ఉద్యోగాలు ఖాళీగా ఉండేవనీ, వాటిలో నుంచి 1200 ఉద్యోగాలకు నియామకాలు జరిగాయనీ, తక్కిన 300 ఇంకా ఖాళీగానే ఉన్నాయనీ అన్నారు.

ఈ తెలంగాణేతర సిబ్బందిని తెలంగాణా అధికారుల ఆధీనంలో ఉన్న కార్యాలయాలలో నియమించటం జరిగినదని ఆయన అన్నారు. పని సక్రమంగా సాగిపోయేటటు చూడవలసి ఉంటుంది గనుక ఈ నియామకాల విషయంలో ఆ తెలంగాణా అధికారులను సంప్రదించటానికి వీలులేదని ఆయన అన్నారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తులు తగిన యోగ్యతలు కలవారు లభ్యం కానందున ప్రాంతేతరులను నియమించారు. యోగ్యతను బట్టి నియామకాలు జరపటం సాధ్యం కాదు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ అమృతరెడ్డి, తెలంగాణా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రచురించిన శ్వేత పత్రాన్ని పరిశీలించటానికి నియమింపబడిన ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. చెన్నారెడ్డి ఆగస్టు 9 వ తేదీనాడు విలేకరుల సోపులో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ఉద్యోగాలలో ఆంధ్ర స్థానీయులను నియమించి ముల్కీ నియమాలను ఉల్లంఘించిన దంటూ చేసిన ఆరోపణలకు సమాధానమిస్తూ ఆ అధికారి పెదిదంగా అన్నారు

ఆ నాయకులు చేసిన ఇతర ఆరోపణలకు మండిపడ్డారు ప్రభుత్వ ప్రతినిధి తెలంగాణా అధికారులు తమ కార్యాలయాలలోని సూపరింటెండెంట్లకు కూడా భయపడతారనటం నిజంగాదన్నారు

తెలంగాణా అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారుగనుక వారికి ఆంధ్ర ప్రాంతంవారంటే భయమేమీలేదని ఆయన అన్నారు.

తారాసింగ్ ఆరోగ్యం

అమృతసర్, ఆగస్టు 29

15వ రోజు నిరాహారదీక్ష సాగిస్తున్న తారాసింగ్ పరిస్థితి మరీ అందోళన కరంగా ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు.

సూర్యదేవ్ ఆరోగ్యం

యోగిరాజ్ సూర్యదేవ్ చాలా బలహీనంగా ఉన్నారనీ, పరిస్థితి అందోళన కరంగా ఉన్నదని డాక్టర్లు వ్యక్తపరిస్తున్నారు.

గోదావరిలో లాంచీల రాకపోకలు తిరిగి ప్రారంభం

రాజమండ్రి, ఆగస్టు 29

గోదావరి ఉప్పొంగిన కారణంచేత గత 24వ తేదీనుంచి నిలిపివేయబడిన లాంచీల రాకపోకలు ఇప్పుడు తిరిగి కొనసాగుతున్నాయి నిలిపివేయబడ్డం తగ్గిన కారణంగా లాంచీల రాకపోకలు తిరిగి సాగుతున్నాయి

ఈ రోజు ఉదయం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం 13.4 అడుగులు గోదావరి రైల్వేవంతెనవద్ద నీటిమట్టం 55.1 అడుగులు ఉన్నది.

దాంగం
సోమవారం
ఆగస్టు, 1961

[illegible] సంవత్సరం శ్రావణ బహుళ [illegible] సాయంత్రం 6.0 వరకు [illegible] సాయంత్రం 5.35 వరకు. [illegible] వర్జ్యం వగలు 1.46 మొదలు 3.17 వరకు. పునః వర్జ్యం రాత్రి 3.00 మొదలు 4.34 వరకు. పుష్యకార్తె వగలు 12.14 మొదలు

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు మంది ప్రతినూలు పడుదుడుకుగా ఉండును. నూనె దినుసులు తేజి. మిర్చి. కొబ్బరి మంది. ధాన్యాలు, అపరాలు మంది.

రైతులకు:- ధాన్యాలు అమ్ముట కొనుట. యంత్రములు, నీటి వసతులు ఏర్పాటు చేయుటకు మంచిది

మంచి చెడలు:- ప్రయాణాలకు దావాలు దాఖలు చేయుటకు, విందోదాలకు, నూతన ఉద్యోగములో చేరుటకు, శుభకార్యాలకు, అధికార్లను దర్శించుటకు, దస్తావేజులు వ్రాయుటకు, డబ్బు లావాదేవీలకు మంచిది,

అదృష్టసంఖ్యలు :.9.6.0

ఆంధ్రభూమి

బుధవారం 30 ఆగస్టు, 1961

పంజాబీ సుబా

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పంజాబీసుబా ఏర్పాటును మరొకసారి తిరస్కరించారు. పంజాబీ ప్రాంతీయ పక్షం ఎలా అమలు జరుగుతున్నదీ సమీక్ష చేయడానికి సిక్కులకు అన్యాయం జరుగుతూ వున్నదనే ఆరోపణను విచారించడానికి అభ్యంతరం లేదని ప్రధాన మంత్రి వెల్లడించారు. పంజాబీసుబా కారకు ప్రాయోపవేశం చేసున్న మాస్టర్ తారాసింగ్ శ్రీ నెహ్రూ సూచనను నిరాకరించారు. ఇంతవరకూ అటు కేంద్ర ప్రభుత్వము, ఇటు అకాలీదళ్ నిర్మాణాత్మక [illegible] లేదు. పంజాబీసుబా స్థాపనను అసంభవమని శ్రీ నెహ్రూ ప్రకటిస్తూ వచ్చారు. పంజాబీసుబా స్థాపనను సూత్రప్రాయంగా మొదలు అంగీకరించేవరకూ ప్రాయోపవేశాన్ని విరమించడం జరిగదని మాస్టర్ తారాసింగ్ స్పష్టం చేస్తూ వచ్చారు. ఈ రెండు విరుద్ధ వాదాలను సమన్వయం చేయడం సాధ్యంగాక పోవచ్చును. మధ్యే మార్గాన్ని రూపొందించడం కష్టంకాక పోవచ్చును. అందుకు ప్రయత్నమే జరుగలేదు. పంజాబీ సుబాను ఏర్పాటు చేసి తారాసింగ్ ప్రాణాన్ని కాపాడాలని కోరేవారు కొందరు, పంజాబీ సుబా నిర్మాణాన్ని పూర్తిగా వ్యతిరేకించేవారు కొందరు. ఇతర రాష్ట్రాలో పంజాబీ సుబా వ్యవహారాన్ని కేవలం రాజకీయ సమస్యగా పరిగణించి కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలవారు కుల, మత విభేదాలు లేకుండా మాస్టర్ తారాసింగ్‌ను సమర్థిస్తున్నారు.

పంజాబీసుబా కేవలం [illegible]త సంబంధమైనదని ప్రధాన మంత్రి అభిప్రాయం. అందుకు తగటుగానే పంజాబ్ హిందువులు పంజాబీసుబా స్థాపనను వ్యతిరేకిస్తున్నారు. హిందువులేగాక హిందీ భాషా వాదులుకూడా-వారు హిందువులే అయినా - పంజాబీ సుబాను వ్యతిరేకిస్తున్నారు. పంజాబీసుబా కేవలం పంజాబీ భాషా రాష్ట్రం అయితే, పంజాబ్ లో స్పష్టంగా ఒక భాగం పంజాబీ భాషా ప్రాంతం అయితే ఆ ప్రాంతాన్ని [illegible] కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయవచ్చును. అయితే పంజాబ్‌ను భాషా వ్యాయుక్త రాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరించడ సులభంగాదని ప్రధాన మంత్రి వివరించారు. అస్సాంలో వలెనే పంజాబ్‌లోనూ హిందీ, పంజాబీ భాషలవారి మధ్య అవిశ్వాసం ఏర్పడి స్పర్ధలు పెరిగివుంటే, ఈ వివాదాన్ని పరిష్కరించడం కష్టంగాదు. దురదృష్టవశాత్తూ ఎవ్వరూ పంజాబీ సుబా వ్యవహారాన్ని ఉద్రేకం లేకుండా, ప్రశాంతంగా విచారించలేదు.

మాస్టర్ తారాసింగ్ ఆరోగ్యం క్షీణంగా విషమిస్తున్నది. పరిస్థితి అందోళనకరంగా వుంటున్నది. పంజాబీ సుబా నిర్మాణాన్ని నిరాకరించడం సులభం కావచ్చునుగాని, అవాంతర, అసాధారణ పరిస్థితులు ఏర్పడితే పంజాబ్ రాష్ట్రంలోనే గాక దేశం అంతటాకూడా కల్లోలం ప్రజ్వరిలవచ్చును. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వము, అకాలీదళ నాయకులు లోగడ మేము చేసిన సూచనను శ్రద్ధగా పరిశీలించగలరని ఆశిస్తున్నాము.

ఒక రూపాయి పొదుపు ఉద్యమం
శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షతన సభ

సిద్దిపేట ఆగస్టు 29

మెదక్ జిలా సిద్దిపేట పూర్వ విస్తరణ కేంద్రంలోని తొర్నాల్‌లో ఒక రూపాయి పొదుపు ఉద్యమాన్ని ఇటీవల ప్రారంభించారు.

ఈ సందర్భంలో జానప సభ్యుడు శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

జిలా కలెక్టరు శ్రీ జి యస్ శఫూర్ యీ ఉద్యమం ఆశయాలను వివరించారు. పిల్లలు నియమత్రిణ అవశ్యకతపై కూడా వారు మాట్లాడారు

పిమ్మట జిల్లా కలెక్టరు రు. 600ల మొత్తాన్ని రు. 5 ల బహుమతిపత్రాల వారికి బహూకరించారు.

జిలా పరిషత్తు సభ్యుడు శ్రీ యల్లారెడ్డి వందన సమర్పణ చేశారు.

పంగారెడ్డి పౌర సంబంధాల శాఖ అధికారి ఫిలిం ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

జులై ఆఖరునాటికి చిన్న మొత్తాల పొదుపు క్రింద రు. 54 875 లను వసూలు చేశారు బహుమతి పత్రాల క్రింద రు. 4315 లు వసూలు చేశారు.

కుట్టిపురం ఉపఎన్నిక
పోటీచేయరాదని కేరళ కాంగ్రెస్ నిర్ణయం

తిరువేంద్రం, ఆగస్టు 29

కేరళ శాసనసభలో శ్రీ పీటీ సాహెబ్ మరణంవల్ల ఏర్పడిన ఖాళీ స్థానముకు జరిగే ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని నిలపకుండా వుండుటకు కేరళ కాంగ్రెస్ నిశ్చయించింది. అక్కడ జరుగనున్న ఉపఎన్నికలో కాంగ్రెసు వాదులు ఎవ్వరికి ప్రచారం చేయరాదనిగూడా ప్రదేశ్ కాంగ్రెస్ ఆదేశించింది. కమ్యూనిస్టుపార్టీతోనూ పోటీచేయక ముస్లింలీగ్‌ను ఓడించేందుకు. నిలబడేవారిలో బలమైన అభ్యర్థిని బలపరచుటకు నిశ్చయించుకున్నారు.

పశ్చిమ జర్మనీలో 7 వేల అణ్వస్త్రాలు
బ్రిటన్ అమెరికాలచే విల్వ

లండన్, ఆగస్టు 29

వివిధ పరిమాణాలు. విధ్వంసక శక్తిగలిగిన 7 వేల అణ్వస్త్రాలను పశ్చిమ జర్మనీలో బ్రిటన్, అమెరికాలు నిల్వచేసి వుంటాయని "డెయిలీ ఎక్స్‌ప్రెస్" విలేఖరి వ్రాస్తున్నాడు

అతను ఇలావ్రాశారు:

ఆ అణ్వస్త్రాల మొత్తం విధ్వంసక శక్తి హిరోషిమాపై వేసినటువంటి అణు బాంబులు వంటి 7వేల అణు బాంబుల విధ్వంసక శక్తితో సమానం రష్యన్ సైనికులు ముందుకు చొచ్చుకువస్తున్న తరుణంలో వీటిలో చాలాఅస్త్రాలనుకాని అన్నింటినికాని 48గంటల లోపలనే వినియోగించివేయాలని నాటో కూటమి పైనికాధికారుల పథకం.

దుర్గాదాస్ రచన:
ప్రధాన సమస్యల్లో ప్రధాని
పటేల్, పంత్, అజాద్‌లు లేనిలోటు
ముఖ్యమంత్రి వైరాక్ నిష్క్రమిస్తే పంజాబీ సమస్య పరిష్కారం

భారతప్రధాని జెల్లోడ్ ప్రయాణం ఈనాడు అతిప్రధానంగానే కనిపిస్తున్నది. ఇంతకాలంగా ఆయన సాధించుకున్న గౌరవాన్ని ప్రతిష్ఠను అక్కడ ఫలరూపంలో పొందాలి. అయితే ప్రధాని నెహ్రూ తటస్థ విధానాన్ని మాత్రం విడిచిపెటడానికి సన్నద్ధంగా లేరు. ఈనాడు ఆసియా-ఆఫ్రికాలమధ్య సహకారాన్ని సాధించడం అంతంతలో అయేపని కాదు. చైనా, పాకిస్తాన్, గోవాల విషయమై భారతదేశం తన అభిప్రాయాలను ఆఫ్రికాకు విశదం చేయడం ఎంతయినా అవసరం.

జెల్లోడ్‌నుంచి నరారి ప్రధాని నెహ్రూ మాస్కోవెళ్ళే ప్రయత్నంలో ఉండడంకూడా ఈ తటస్థరాజ్యాల సమావేశంలో ఆయన పలుకుబడిని పెంపొందించేదిగానే ఉన్నది.

పోయటర్‌స్బర్గ్‌లో అనేకాంశాలపై ప్రధాని చర్చించవలసి ఉంది ఆ అంశాలలో అతిముఖ్యమైనవి. పాకిస్తాన్‌ను ఎదుర్కోడానికి రష్యా విమానాల కొనుగోలు, చైనా చేసిన సరిహద్దుల ఆక్రమణ. బొఖారాలో ఉక్కుకర్మాగార స్థాపనలో రష్యా సహకారం మొదలుగాగలవి.

ఇవికాక బర్లిన్ అడిగాగల అంతర్జాతీయ సమస్యలు ఉండనే ఉన్నాయి.

* * *

తారాసింగ్ నిరాహారదీక్ష కొంచెం ఆలస్యమైనదీ సిటట్లే ఉన్నది. ఈ సమయంలో ఒక్కలోపం కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది.

ఇదివరలో ఇటువంటి విషమ సన్నివేశాలు ఎదురయినప్పుడు పటేల్, పంత్ అజాద్‌లతో సంప్రదించే అవకాశం ప్రధానికుండేది. ఇప్పుడున్న సలహాదారులందరూ తమ ప్రయోజనాలు తీర్చుకొనే వారే అయారు.

ఆయన మంత్రి మండలి సభ్యులయితేనేం, కాంగ్రెస్ ప్రముఖులయితేనేం, అయినకు దూరంగానే ఉండి నెహ్రూను ఏకాకిగా చిత్రించి తృప్తి పడుతున్నారంతే. ఆయన మనుషులు ఆయన తన శ్రేయోభిలాషులనే సలహాలు పిలుస్తున్నాడు.

నెహ్రూ సలహాదారులు

ఇలాకొందరు తంతు:

పోస్టు వారికి [illegible] [illegible] అయిన [illegible] [illegible] అర్థి చక్రవర్తి [illegible] [illegible] దీక్షలకు బయపడి మనం పథకాలను అంగీకరించరాదు అని తక్కుంగల వారు అంటున్నారు. పోతే సాధారణ కాంగ్రెసు సభ్యులంటున్నారు. ప్రధానికి క్రైస్ వాక్యమే వేదం-అని.

పంజాబులోని హిందువులందరూ కాంగ్రెసు జనసంఘాలకు మాత్రమే ఓటు చేస్తారని తెలిసినా కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రజా పోషకులుగా తనను విభజనవే ఏమర్చించడం చమత్కారంగా ఉంది. అయితే ఒకటి కావచ్చు. తమ అందోళనకు నెహ్రూ దిగివస్తే అప్పుడు కొంత పలుకుబడి పెంచుకో వచ్చునని.

సిక్కుల విషయంలోనూ, అకాలీదళ నాయకుని విషయంలో కాని, అనమంజసంగా, అక్రమంగా ప్రవర్తించే ఊహ ప్రధానికి లేదు

అయితే జిన్నా విధానాలవలం బించి, ప్రతిదానికి ఏదో ఒక మతపేరీ పెటి విధానానికి మాత్రం నెహ్రూ విముఖంగానే ఉన్నారు

కాంగ్రెస్ గదెనెక్కినది మొదలు తాలా వదకాలు ప్రవేశపెట్టింది. ప్రాంతీయ సంఘాలకు సాధ్యమైనన్ని అధికారాలిచ్చి అనేకసమస్యలను పరిష్కరించాలని ఆయన ఊహ.

* * *

ముస్లింలు అధికసంఖ్యాకులుగా గల కాశ్మీరు సరిహద్దు రాష్ట్రమేకద. క్రిస్టియన్‌లవలుకుబడికిలోంగి వాగా రాష్ట్రం ఇచ్చారుకద. ఈ స్థితిలో మా నుబా ఎందుకు రాదు- అని వాదిస్తున్నారు సిక్కులు.

అయితే ఇంగ్లీసువారు ఈ దేశం విడిచిపెట్టేవేళకు కాశ్మీర్, నాగా ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రాలే. అంతేకాని శిక్కులమీద అవిశ్వాసంఉండి నెహ్రూ ఈ పని చెయ్యలేదే.

కైరాన్ ప్రవచనం

భారతప్రధాని అశలన్నీ కైరాన్ మాటమీదనే ఉన్నాయి. తారాసింగ్ నిరశనవ్రతం నిలిచేది కాదనీ ఇదొక యెత్తుగడ అనీ ఆయన వాదం. నెహ్రూ దీనిని నమ్మారు. ఇప్పుడే మంటున్నారంటే - తారాసింగ్ అసుయాయులందరూ నిరక్షర కుక్షులూ జ్ఞానశూన్యులూ- అని.

తారాసింగ్‌కు నగరాలలో ఉన్న పలుకుబడి పల్లె పటులలో లేదు కనక ఈ నిరాహారదీక్షకు నిరాశయే పర్యవసానమవుతుందని కూడా కైరాన్ అంటున్నారు.

అసలీ ఉద్యమానికి సిక్కులలోని అనేకులు వ్యతిరేకులున్నారని పలికి కైరాన్‌తో ఆయన అనుచరులే ఏకీభవించినట్లు కనిపించదు. అయితే కైరాన్ వ్యక్తిత్వం పతనమయినట్లయితే ఈ ఉద్యమం చల్లారి శాంతి ఏర్పడుతుందని అభిజ్ఞుల అంటున్నారు.

బ్రిటిష్‌వారి హయాంలోనే సిక్కులు రాజకీయ ప్రాముఖ్యం సాధించుకున్నారు. గురుద్వార ఉద్యమంతో అకాలీలకు సిక్కులపై ఆధిపత్యం సిద్ధించింది. తరువాయి స్వాతంత్ర్య సంగ్రామంలో సైతం వీరిని కాంగ్రెస్ బాగా వినియోగించుకున్నది. 1930 40 ల మధ్య పంజాబులో కాంగ్రెస్ పలుకుబడి అంతంత మాత్రంగా ఉండేది. అప్పుడే అకాలీలు కొంత దిగి రాజీ మార్గాన నడిచారు.

ఫలితంగా తారాసింగ్‌కు మంత్రి వర్గంలో స్థానం లభించింది. అంతే కాక స్వేచ్ఛానంతర కేంద్ర ప్రభుత్వంలో కూడా ఆయన మంత్రి పీఠం అలంకరించగలిగాడు ఎవ్వడైతే వల్లభాయ్ పటేల్‌తో అభిప్రాయ భేదానికి దిగాడో అప్పుడు తారాసింగ్ స్థితి మారింది. పటియాల ఓటింగ్ పాక్కు రావడంతో పంజాబు వాతావరణమే మారింది.

తననూ తనఅకాలీదళాన్నీ గుర్తించవలసిందిగా తారాసింగ్ అప్పుడు కాంగ్రెసును కోరుతూ, రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ మంత్రివర్గ నియామకం తనకే అప్పగించాలన్నాడు ఇది సాగిరాకపోయేసరికి పంజాబీ సుబా ఉద్యమం ప్రారంభించాడు

పంత్ వధకం

అప్పుడు నెహ్రూ-పంతులు ఆలోచించి ఎండ్‌పథకం వెలువరించారు దానితో అకాలీలు రాజకీయ పద్ధంగా వెనుకకు తగుతామనీ, కాంగ్రెస్‌తో చేతులు కలుపుతామనీ అన్నారు అయితే పరస్పర విశ్వాస రాహిత్య హేతువుగా ఆ పథకం అమలు జరుగలేదు

ఇదిలాఉండగా పంజాబులో తారాసింగ్ ప్రాబల్యం తగ్గించడానికి కైరాన్‌మంత్రివరం కృషిచేస్తోమైంది. అంతతో అందుకుంది అనలు జ్వాల పంజాబులో కైరాన్ మాట చెల్లాలా? తారాసింగ్ ఆధిపత్యం సాగాలా? అని.

ఈ సందర్భంలో మంత్రివరంలోని రావ్ వీరేంద్ర సింగ్‌ను తొలగించడం రాష్ట్రంలో చాలా అందోళనకు దారి తీసింది. ఈ విషయం పంజీపరిధి. కైరాన్‌ల మధ్య ఇంకా రహస్యంగా నలుగుతూనే ఉంది.

ఆయుర్వేద వైద్యులకు ఓషధీ విజ్ఞానం
పరిషత్తు రజతోత్సవసభలో ప్రసంగాలు

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి ఆగస్టు 29

[illegible] అయిదవ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు మహాసభల సందర్భంలో- రాజమండ్రి పురపాలక సభా భవనంలో యేర్పాటు చేయబడిన, ఓషధి ప్రదర్శనలను శ్రీ వెన్నెటి సత్యనారాయణ ప్రారంభించారు. [illegible] 29 [illegible] నిర్వహించిన పరిషత్తు [illegible] పరిషత్తు (పూర్వం నుంచి ప్రసిద్ధియై పద్మశాలల అధ్యాపకులు) యీ సభకు అధ్యక్షత వహించి, ఓషధీ విజ్ఞానం వైద్యునికంత అత్యంతావశ్యకమో వివరించారు.

వశ్రీమహాలులో జరిగిన 25వ పరిషత్తు మహాసభ కధ్యక్షత వహించిన శ్రీ పైడ పార్థసారథి పండిట్ (బెంగుళూరు) ఆయుర్వేదం పునరుత్థారణ గురించి పలుకోణాలు దృష్టిలో పెట్టుకుని దుస్థితిలో వున్నదీ వివరించి, దినకంతకూ కారణం ఆయుర్వేద వైద్యులలో వెలకొన్న అనైకత్యం-మతాతత్వంకారణమని నొక్కి వక్కాణించారు. తమ వైద్యవిధానమే శాస్త్రీయం గాదనీ- అసంపూర్ణమనీ నినాదాలిచ్చి అణగద్రొక్కబడుతూ వున్న యీ దుస్థితిలోనైనా ఆయుర్వేదవైద్యులు ఐకమత్యం సంతరించుకుని, రాజకీయంగా- శాస్త్రీయంగా విజృంభించి, యుగయుగాలుగా భారతావనిలోనున్న యీ వైద్య విధానం మనిరం చేయండని ఉద్బోధించారు.

శ్రీ కందుకూరి వెంకటనుబ్బారావు (ఏలూరు) ఆయుర్వేద ప్రాశస్త్యంపై పద్యాల చదివి ప్రసంగించారు.

మధ్యాహ్నం ధన్వంతరి ప్రార్థనతో శ్రీమతి మింగిపూడి గౌరీదేవి జాతీయ గీతాలాపనానంతరం, వేదపఠనంతో సభలు ప్రారంభమైనవి.

ప్రారంభించవలసిన ఆంధ్ర ప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ, దేవర కాళేశ్వర రావు అనివార్య కారణాలచే రాలేకపోయినందున, వారి బదులు శ్రీ పొన్నారాయణ పండిట్ ప్రారంభం చేశారు. వారి అంగ ప్రసంగమును ఆయుర్వేద బోర్డు సభ్యులు డాక్టర్ కూరెళ్ల హరిహర స్వామి తెలుగున కనువాదం చేశారు. శ్రీ పండిట్ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు స్థాపనకూ మనుగడకూ కారకులైన వ్యక్తియ శ్రీ ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులు తమునుకూడా దారి చూపిన మహాపురుషులని వారికి జోహార్లర్పించారు. చాల ఉద్వేగంతో ప్రసంగిస్తూ పోటీ సంఘాలు రద్దు చేసుకుని, సంప్రదింపులవల్ల భేదములు సమసింపజేసి, ఐక్యత సంపుటించి. ఆయుర్వేద వైద్య విధానానికి ఉచితస్థానాధించండి అని హెచ్చరించారు.

పరిషత్తు అధ్యక్షస్థానంనుంచి విరమించుకుంటూ వున్న శ్రీ వేదాల తిరుమల వెంకట రామానుజస్వామి- ఆయుర్వేదం సంపూర్ణమైన సమగ్రమైన వైద్యవిధానం అని సోపత్తికంగా శ్లోకాల చదివి, నిర్ధారణగా చెప్పారు. ఇతర విధానాలతో సాంకర్యం చేయుట తగదని హెచ్చరించారు.

పరిషత్తుకు నూతనంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ ధన్వంతరి రఘూత్తమాచారి ఎం. ఎ. (చిత్తూరు) తమ ఉపన్యాసం చదివారు.

కార్యదర్శి శ్రీముళ్ళమల వెంకటశాస్త్రి 25వ వార్షిక నివేదికను చదివి సమర్పించారు. సంస్థ స్థాపించబడి 39 సం. లయినా 25 మహాసభలు జరిగాయనీ, యీ పరిషత్తు తూర్పు చిరకాలంలో ఒక గురుకుల పద్ధతి [illegible] పరీక్షలు [illegible] వారూ, సంస్థ నిర్వహించిన ఆయుర్వేద గ్రంథ పరపరా విశ్లేషణ గ్రంథ ప్రచురణలు వివరించారు. పరోక్ష కార్యదర్శి శ్రీ కంభమెట్టు విష్ణువర్ధనరావు అడిటు చేయబడిన జమా ఖర్చుల లెక్కల వివరాలు జనవరి 1958 మొదలు డిసెంబరు 1960 వరకూ చదివి వినిపించారా సభవారామోదించారు.

ప్రతినిధులకూ, అతిథులకూ శ్రీ దక్కన్ ఆయుర్వేద ఫార్మసీవారు తేనీటివిందు చేశారు, యీ తేనీటి విందు సమయంలో రాజమండ్రి శ్రీ గౌతమీ వ్యాయామ కళాశాల విద్యార్థులు శ్రీ అప్పారావు, వెంకట్రావులు యోగాసన ప్రదర్శనలు చేశారు. సర్వాంగాసనం, శీర్షాసనం, భుజంగాసనం, శలభాసనం, ధనురాసనం ప్రదర్శించారు ఈ యీ ఆసనాల వేయుటవల్ల శరీరంలో ఏయేభాగాలు వృద్ధిపొందుతవో, ఏయే రుగ్మతలు రాకుండ పోతవో, శ్రీ కొడాలి అచ్యుతరావు వివరించారు.

తర్వాత భిషగ్రత్న డాక్టర్ అవంట లక్ష్మీపతిచే ప్రారంభించబడి, ఆయుర్వేద వైద్య విధానం-రోగ నిదానం-చికిత్స మున్నగు విషయాలపై విద్యాగోష్ఠి జరిగింది. భిషగాచార్య శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రి యీ సభకధ్యక్షత వహించారు. బాలపక్షపాతం (పోలియో వ్యాధి) పై శ్రీ ముళ్ళమల వెంకటశాస్త్రి, శ్రీకోమూర్తులగురువాత్రంగారు వ్యాసాలు చదివారు. డాక్టర్ దోవిభట్ల రామకృష్ణయ్య (మనస్తత్వశాస్త్ర పండితులు) మానసిక వ్యాధులపై ప్రసంగించారు.

ఆయుర్వేద పరిషత్తు రజతోత్సవాలతో పాటుగనే ఆయుర్వేద పట్టభద్రుల ద్వితీయ వార్షిక మహాసభ గూడా యీసందర్భంలోనే 27 తేదీన శ్రీ ప్రతివాది భయంకర శర్మోపాధ్యాయులవారి అధ్యక్షతన జరిగింది.

భారతదేశంలోని గోవాపౌరులు
ఎన్నికలలో ఓటుచేసే హక్కు ఉన్నదని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

రాబోయే ఎన్నికలలో ఓటువేసేందుకు భారతదేశంలోని గోవాపౌరులకు ప్రత్యేకఏర్పాట్లు ఏవీ చేయవలసిన అవసరంలేదనీ, ఈ దేశంలో నివాసంఏర్పరచుకొన్న గోవావారందరికి ఓటింగు హక్కు ఉన్నదనీ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోకసభలో శ్రీ బిజ్జిరాజ్‌సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

భారత దేశానికి కెనడా ఆర్థిక సహాయం

(ప్రత్యేకదిల్లీ ఆగస్టు 29

కెనడా కొలంబో ప్రణాళిక క్రింద భారత దేశానికి సమృద్ధిగా అనేక కోట్ల డాలర్లు ఇవ్వదు చేసే గోధుమలను ఇచ్చేందుకు సిద్ధమైంది ఇది మూడవ పంచవర్ష ప్రణాళికలో మొదటి రెండేళ్లకు చేయవలసిన 56 000 000 ల ఆర్థిక సహాయంలో ఒక భాగం. సాలుకు ఆర్థిక సహాయం 28,000,000 లు (ప్రత్యేకదిల్లీ, అటావాల మధ్య కెనడా ఆర్థిక సహాయం పై సంప్రదింపులు జరుగుతున్నాయి (సమాచార)

ఘనాకు సింహళ పౌరసత్వ ప్రసక్తిలేదు

అక్రా, ఆగస్టు 29

సింహళీయ శస్త్రవైద్య ప్రసిద్ధుడు -యితడు ముఖ్యంగా ఎముకలజబ్బు వల్ల కలిగే అనేకవ్యాధులను నివారించడంలో ప్రసిద్ధుడు - అక్రాలోని వైద్యశాలలో ఒక ఉద్యోగాన్ని స్వీకరించాడు. మన ఆరోగ్యశాఖ వారి ద్వారా యీ ఉద్యోగం నిర్వయింపబడింది పశ్చిమ అంతస్థ నగరం నుండి మనాకు వచ్చిన వీరు యిక్కడ ఐదేళ్ళపాటు ఉంటారు

బోధన్ నియోజకవర్గంలో ఎన్నికల సందడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నవీపేట, ఆగస్టు 29

ఎన్నికలు సమీపించినకొలదీ గ్రామాంతాలలో పందెలనం ఎక్కువవుతున్నది.

బోధన్‌నియోజకవర్గంలో కొందరు కాంగ్రెస్ అభ్యర్థిత్వంకోసం దరఖాస్తులు పెట్టి ప్రయత్నాలు సాగిస్తుంటే శ్రీ రాంగోపాలరెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసే సూచనలు కనిపిస్తున్నాయి.

ఇదిలాఉండగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యకర్త శ్రీ పి వి కృష్ణారావును బోధన్ నియోజకవర్గం నుంచి పోటీచేయించటానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు

ఏది ఎలా ఉన్నా మొత్తంమీద యీ నియోజకవర్గంలో పోటీ తీవ్రంగానే ఉండవచ్చుననుకొంటున్నారు.

కేటాయింపు కోసం రజక మహాసభ
ద్వితీయ వార్షికోత్సవ సభలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ రజక మహాసభ ద్వితీయ వార్షికోత్సవ సభలు ఇక్కడ 26 న ప్రారంభమయి రెండురోజులపాటు జరిగాయి. సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పెదవంగంటి శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు మొదటిరోజు సభకు శ్రీ పెనుమూళ శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పి. సుబ్బారావు సభికులకు స్వాగత వచనాలు పలికారు. కార్యదర్శి శ్రీ విరయ్య నివేదికను చదివారు.

అధ్యక్షులుగా శ్రీయుతులు జె. వెంకన్న జి గురవయ్య పి. తలుపులు, ఎమ్. వెంకటప్పయ్యలను ప్రతినిధులు ఎన్నుకున్నారు. శ్రీ నాగేశ్వరరావు, శ్రీ కె. కృష్ణారావు. శ్రీ పి. వెంకన్న. శ్రీ ఎల్. గోవిందరాజులు. శ్రీ టి ముత్యాలు, సౌర్య సంఘ సభ్యులుగా ఎన్నికయారు.

దక్షిణాఫ్రికా, రొడీషియాకో వెళ్లిపోండి
శ్వేతజాతులకు టాంమొబయా హెచ్చరిక

నైరోబీ, ఆగస్టు 28

త్రను జాతి మనతలో విశ్వాసంగల శ్వేతజాతుల వారంతా దక్షిణాఫ్రికాకో, లేక రొడీషియాకో వెళ్ళిపోవాలని కెన్యా ఆఫ్రికన్ జాతీయ సంఘ కార్యదర్శి శ్రీ టాంమొబయా శ్వేత జాతులకు సలహా ఇచ్చారు.

ఆఫ్రికా యావత్తూ జాతి వర్ణాల ఆధిపత్యం నుంచీ విముక్తి పొందేంతవరకు శ్వేతజాతులవారిని వెంటాడి తరిమేస్తామనిఆయన హెచ్చరించారు.

కెన్యా యూరపియన్లు దక్షిణాఫ్రికాకో, రొడీషియాకు వలసపోయేందుకు తోడ్పడటానికి 'దక్షిణాఫ్రికా సమితి'ని ఏర్పాటుచేయడంపై ఆయన వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు

ఆయన యింకా ఇలా అన్నారు: "కెన్యాలోనే కాకుండా, ఆఫ్రికాలోని మిగిలిన దేశాలలోని పోదరులకు కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సంపాదించేందుకై మేము కంకణం ధరించాము ఆఫ్రికాలో ఎక్కడాకూడా శ్వేతజాతుల ఆధిపత్యం ఉండటానికి వీలులేదు"

విజయవాడ లేఖ:
కాంగ్రెసు పరిశీలకులచే సాక్ష్య సేకరణ - బియ్యం మిల్లుల మూసివేత వాయిదా

(ఆంధ్రభూమి విలేఖరి)

విజయవాడ ఆగస్టు 29

శాసనసభ లోకసభ ఎన్నికలకు పోటి చేయదలచిన అభ్యర్థుల విషయమై పరిశీలనలు జరిపేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులైన శ్రీ డి. పాండురంగారెడ్డి, శ్రీ పి. వరసింగరావు, కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు నిన్న సాయంకాలం జగయ్యపేట నుండి ఇక్కడికి విచ్చేశారు.

పీడ మండల కాంగ్రెస్ సంఘ సభ్యులతోను, పంచాయతి సమితి సభ్యులతోను చర్చిస్తారు.

ఇక్కడి పది మండలకాంగ్రెస్ సంఘాలు విజయవాడ ఉత్తర నియోజక వర్గానికి శ్రీ మదుపిళ్ళబిట్టిని, దక్షిణ నియోజకవర్గానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వర్రావును బలపరుస్తూ ఇదివరకే తీర్మానించారు. విజయవాడ పట్టణ కాంగ్రెస్ సంఘం కూడా ఇలాంటి తీర్మానాన్నే పంపి వ్యక్తిని పరిశీలకులకు అందచేసింది.

పరిశీలకులు పట్టణ సంఘ కార్యవర్గ సభ్యులను మండల కాంగ్రెసు కార్యవర్గ సభ్యులతోను చర్చించి ఒక్కొక్కరి అభిప్రాయాలను తీసుకొంటున్నారు

పార్లమెంటు నియోజక వర్గానికి ఏడు మండల కాంగ్రెస్ సంఘాలు భారత మహిళా మండలి కార్యదర్శి కృష్ణా జిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి అయిన శ్రీమతి బి మనోహరం, అడ్వకేటిను బలపరచినట్లు తెలుస్తున్నది.

స్థానిక బార్ అసోసియేషన్, టైలర్స్ అసోసియేషన్, అగ్నికుల క్షత్రియ సంఘం. ఆయుర్వేద మహా మండలి. తదితర సంస్థలు కూడా శ్రీమతి మనోహరం అభ్యర్థిత్వాన్నే బలపరచినట్లు తెలుస్తున్నది.

ఉత్తర నియోజకవర్గం

వర్గానికి, నాలుగు మండల కాంగ్రెస్ సంఘాల సభ్యులు శాసన సభ నియోజక వర్గానికి శ్రీ సుంకర కనకరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 17 మంది కలిసి సంతకాలు చేసి ఒక వినతి పత్రాన్ని పరిశీలకులకు అందచేశారు. ఈ నియోజక వర్గానికి శ్రీ బిటి. శ్రీ యస్ కనకరావు, శ్రీ రామకృష్ణారెడ్డి. కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తులు దాఖలు చేశారు.

దక్షిణ నియోజకవర్గం

విజయవాడ దక్షిణ నియోజక వర్గానికి శ్రీ కాళేశ్వరావు. శ్రీ కాకర వర్తి భావనారాయణ. శ్రీ తులసీరావు కాంగ్రెస్ అభ్యర్థిత్వం కోసం దరఖాస్తులు దాఖలు చేశారు

పార్లమెంటుకు శ్రీమతి బి. మనోహరం, శ్రీ చదలవాడ పిచ్చయ్య శ్రీ యర్రనపూడి రామబ్రహ్మం. శ్రీ వి. జోసఫ్. జనాబ్ మహ్మద్ ఖదోస్ మున్నగువారు దరఖాస్తు చేశారు.

వివిధ సంస్థల పరిశీలకుల ముందు ఇచ్చిన సాక్ష్యాన్నిబట్టి శ్రీమతి మనోహరంకు, శ్రీ వై. రామబ్రహ్మంకు సమానవకాశాలున్నట్లు తెలుస్తున్నది.

పరిశీలకులు యీ సాక్ష్యాన్నంతటిని సహస్యంగా సేకరిస్తున్నారు దాదాపు వెయ్యి మంది ప్రశ్నలు-మహిళలలో కలిసి.యీ పాడావిడిని పరిశీలిస్తున్నారు.

లోకసభ స్థానానికి కేంద్ర జల విద్యుత్ సంఘ సభ్యుడై

250 వేల టెలిఫోన్ లైన్‌ల నిర్మాణం

:(o):

మూడవ ప్రణాళికా కాలంలో జరగనున్నట్టు పార్లమెంటరీ సలహా సంఘం వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 2,50,000 టెలిఫోన్ తీగల మార్గాల నిర్మాణం జరుగుతుంది.

రవాణా, వార్తా ప్రసార సౌకర్యాలకు సంబంధించిన పార్లమెంటరీ సలహా సంఘంలో పై విషయం వెలడించబడింది. సంఘ సమావేశానికి శ్రీ పి. సుబ్బరాయన్ అధ్యక్షత వహించారు.

టెలిఫోన్‌ల గిరాకీ సరఫరా కు మించి వుంటున్నదని పలువురు సభ్యులు అన్నారు. టెలిఫోన్ కనెక్షన్‌లు కోరుతూ పెటుకున్న అర్జీల సంఖ్య (దేశంఅంతటా) 1,70 000 తృతీయ ప్రణాళికలో ఇందు నిమిత్తం కేటాయించిన మొతం రు 66 కోట్లలోనూ రు. 30 నుంచి 35 కోట్ల వరకూ స్థానిక టెలిఫోన్ నర్వంల ఏర్పాటు నిమిత్తం వినియోగిస్తారు ఇందువలన 2 1/2 లక్షల టెలిఫోను లకు మాత్రమే కనెక్షన్‌లు ఇవ్వడం సంభవమవుతుంది ప్రస్తుతం పన్నుగిరాకీ, తృతీయ ప్రణాళికా కాలంలో పెరిగే గిరాకిని తట్టుకోవాలంటే 7 1/2 లక్షల టెలిఫోన్‌లకు కనెక్షన్‌లు ఇవ్వవలసి వుంటుంది. లభ్యమయ్యే వనరుల దృష్ట్యా ఇది అసంభవం.

కాంగ్రెస్‌ను గద్దెదింపాలి

సోషలిస్టుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 29

జాతీయైక్యత దృష్ట్యా మాస్టర్ తారాసింగ్ తన దీక్షను విరమించాలని అఖిలభారత సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ నిన్న యిక్కడ ఒక విజ్ఞప్తి చేశారు.

అమరణ నిరాహార దీక్ష కంటె కాంగ్రెస్‌ను గద్దె దింపటం కృషి చేయటమే జాతీయతకు ఏర్పాటుకు తమ పార్టీ విముఖమేనని పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు

ప్రాంతీయ సిద్ధాంతాలకు సమ్మతించి 1956 నుంచి అకాలీదళం రాజకీయాలకు స్వస్తి చెప్పింది. కాని కాంగ్రెస్ పాలన తద్విరుద్ధంగా తమానుపంగా కొనసాగిన కారణంగా తారాసింగ్ ఈ దీక్షను ప్రారంభించవలసి వచ్చిందనీ, శిక్కుల హక్కులకు రక్షణ కల్పిస్తే ఈ సమస్య తీరుతుందనీ, దానికి ప్రధాని నెహ్రూ పూనుకొని వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని ఆయన పేర్కొన్నారు.

కావేరి జలాల వినియోగం, పంపిణీ

మద్రాసు విధాన సభలో శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మదరాసు, ఆగస్టు 29:

కావేరీ నదీజలాల పంపిణీ, వినియోగంలపై మద్రాసు- మైసూర్ రాష్ట్రాల మధ్య 1924 లో కుదిరిన ఒప్పందం ద్వారా సంక్రమించిన హక్కులలో ఏ ఒక్కదాన్నీ మదరాసు రాష్ట్ర ప్రభుత్వం వదులుకోదని ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం రాష్ట్ర విధాన సభలో ప్రకటించారు. ఆ ఒప్పందాన్ని మార్చకుండా చిన్న చిన్న సవరింపులు చేయడానికి మదరాసు ప్రభుత్వం అంగీకరిస్తుందని అన్నారు. 1924 ఒప్పందాన్ని అతిక్రమించి కావేరినదిపైన మద్రాసు రాష్ట్రంలో వంతెనలను నిర్మించడం జరుగవని పని అని ఆయన స్పష్టీకరించారు.

సబ్‌ఇన్‌స్పెక్టరుపై కోర్టుధిక్కార నేరం

మహబూబాబాద్‌లో

మహబూబాబాద్, ఆగస్టు 29

అక్రమంగా పొలంలో ప్రవేశించి పంటను పాడు చేశారని 5 గురిపై నేరం ఆరోపిస్తూ మహబూబాబాద్ మునసబు మేజిస్ట్రేటుకు కంచాలవల్లి గ్రామస్థుడు శ్రీ మాంచాల పుల్లయ్య పెట్టుకున్న అభియోగంపై దర్యాప్తు జరిపి ఇంత వరకూ రిపోర్టు పంపవందువల్ల వ్యాయసాన ఉత్తర్వుల ధిక్కారణ నేరం ఎందుకు మోపకూడదో సంజాయిషీ సమర్పించవలసిందిగా సబ్‌ఇన్‌స్పెక్టరును కోర్టువారు కోరారు.

ఈ కేసులో దర్యాప్తు రిపోర్టు సమర్పించ వలసిందిగా లోగడ చాలా సార్లు కోర్టు వారు కోరినా మహబూబాబాద్ సబ్‌ఇన్‌స్పెక్టరు నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తున్నది.

ఇనుపఖనిజం శుద్ధి కర్మాగారం

రు. 4 కోట్ల వ్యయంతో రూర్కెలాలో నిర్మాణం

రూర్కెలా ఆగస్టు 29

ఇనుప ఖనిజాన్ని శుద్ధిచేసే కర్మాగారాన్ని రు. 4 కోట్ల వ్యయంతో రూర్కెలాలో పశ్చిమ జర్మనీకు చెందిన మెసర్స్ కాపర్స్ సంస్థ వారు నిర్మించనున్నారు, ఒప్పందంపై హిందూస్థాన్ ఉక్కు సంస్థవారూ కాపర్స్ సంస్థ వారూ సంతకాలు చేశారు ఈ కర్మాగార నిర్మాణానికి రెండేళ్ళు పడుతుంది. కర్మాగార నిర్మాణానికి కావలసిన పరికరాలలో అధికభాగం భారతదేశంలోనే తయారవుతాయి

ఉస్మానియా పరీక్షల ప్రశ్న పత్రాలు

హైదరాబాద్, ఆగస్టు 29

వచ్చే నెలలో జరిగే థ్రీ- యూనివర్సిటీ బి ఎ (2 3 సంవత్సరాల కోర్సు) పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులూ, పెద్దపేటు అభ్యర్థుల హాల్-టిక్కెట్లు అయా అభ్యర్థిత్వ పత్రాల్లో యివ్వబడిన చిరునామాలకు పంపటం జరిగిందనీ అయితే దాఖలు చేయవలసిన అన్ని పత్రాలను విశ్వవిద్యాలయానికి పంపనివారికి మాత్రం వాటిని పంపలేదనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలరు తెలియజేస్తున్నారు పరీక్షలు మొదలయే రోజుకు ఒక వారం ముందుగా అంటే సెప్టెంబరు 11 లోగా హాల్ - టిక్కెట్లు చేరని వారు తమ్ము కలుసుకొని వెళ్ళవనీ గూడా వీరు ప్రకటిస్తున్నారు.

లండన్-ఢిల్లీల మధ్య బస్సు సర్వీసు

:(o):

ఆలోచనలో ఉన్నట్టు లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

భారతదేశానికి-సమీపంలోని ఇతర దేశాలకు మధ్య అంతర్జాతీయ బస్సు సర్వీసును ఏర్పాటుచేయడానికి మోటారు వాహనాల చట్టక్రింద నిబంధనలు తయారుచేసేవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో రవాణామంత్రి శ్రీ రాజ బహదూర్ అన్నారు

లండన్- ఢిల్లీలమధ్య బస్సు సర్వీసు ఏర్పాటుచేసే విషయమై పరిశీలనలో ఉన్నదన్నారు. నిబంధనలను తయారుచేయటానికి రాష్ట్రాలు అంగీకారాన్ని కోరామనీ, వారి అంగీకారం రాగానే నిబంధనలనుతయారు చేస్తామనీ అన్నారు

లండన్-ఢిల్లీలమధ్య బస్సుసర్వీసును ఏర్పాటుచేయాలంటే విదేశాల మధ్య ఒప్పందం కుదరాలనీ, విదేశీ కరెన్సీ ద్రవ్యం లభించాలనీ, ప్రయాణీకులకు భోజన సదుపాయం కల్పించటానికి అంతటికీ వ్యవధి కావాలనీ అన్నారు.

వల్లభాయ్-పటేలు జీవిత చరిత్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 28

సర్దార్ వల్లభాయ్ పటేలు జీవిత చరిత్రను రచించేబాధ్యత ఒక సమర్థుడైన రచయితకు అప్పగించబడిందనీ, సాధ్యమైనంత త్వరలో ఈ పుస్తకాన్ని ప్రచురించడానికి కృషి జరుగుతుందనీ, అయితే సరిగా ఏ తేదీనాటికి విడుదల అవుతుందో ఇప్పుడే చెప్పడం కష్టమనీ కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడు లోక్‌సభలో శ్రీ భక్త దర్శన్‌కు లిఖిత పూర్వకంగా తెలియచేశారు.

రు. 2లక్షల విలువకల వజ్రాలు కస్టమ్స్ వశం

సింగపూరు నుండి వచ్చిన ప్రయాణీకుని అరెస్టు

కలకత్తా, ఆగస్టు 29

సింగపూర్ ఓడ మండి దిగిన ప్రయాణీకుని నుంచి రు. 2 లక్షల విలువగల వజ్రాలను కస్టమ్స్ శాఖ వారు స్వాధీన పరచుకుని నిర్బంధంలో ఉంచారు. నిర్బంధంలో ఉండగా ఇతడు కలుసుకోవడానికి వచ్చిన మరి ఇద్దర్ని అరెస్టుచేసి న్యాయస్థానంలో హాజరు పరచారు.

కృష్ణదేవరాయ గ్రంథాలయంలో

పాఠకుల గోష్ఠి

హైదరాబాదు, ఆగస్టు 27

గత ఆదివారం శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో చర్చా వేదిక (పాఠకుల గోష్ఠి) జరిగింది. సమావేశానికి శ్రీ మొక్కపాటి శివాజీ అధ్యక్షత వహించారు. గోష్ఠిలో శ్రీ బందా చంద్రమౌళి, జి. శంకరరావు సత్యప్రసాద్ గారలు పాల్గొన్నారు.

గోష్ఠి సమావేశకర్త శ్రీ టి. విఠల్ సభికుల నాహ్వానించారు.

శ్రీ బందా చంద్రమౌళి తెలుగు సాహిత్య చరిత్రను సమీక్షించారు.

శ్రీ జి. శంకరరావు "దేవుని పేరిట" అనే నవలను, శ్రీ సత్యప్రసాద్ "మల్లారెడ్డి" అనే నవలను సమీక్షించారు.

అధ్యక్షులు శ్రీ మొక్కపాటి శివాజీ సాహిత్యంలో "వాస్తవికతకు" అధిక ప్రాధాన్యం ఇవ్వరాదనీ "వాస్తవ దృక్పథం" అంటూ కూర్చుంటే సాహిత్యంలో పురోగమనం ఉండదని అన్నారు. ప్రాచీన సాహిత్యాన్ని ఊరికి విమర్శించటం సరికాదనీ సాహిత్యం యొక్క విలువ పాత, కొత్తల మీద ఆధారపడి ఉండదనీ అన్నారు.

50 లక్షలు విలువచేసే పొగాకు నిల్వలు

:(o):

ఎగుమతుల అభివృద్ధికి తోడ్పడాలని కేంద్రానికి ఆంధ్ర వర్తకుల అభ్యర్థన

గుంటూరు, ఆగస్టు 29

ఆంధ్ర పొగాకు ఎగుమతి దారులవద్ద సుమారు 50 లక్షల రూపాయలు విలువచేసే 15 లక్షల టన్నుల మేరలీకం పొగాకు నిల్వఉన్నది.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్ గత వారాంతంలో ఇక్కడికి వచ్చినప్పుడు ఎగుమతిదారులు ఆయనను కలసుకొని పొగాకు నిల్వల గురించి తెలియపరచారు. తమ పొగాకు విదేశ మార్కెట్‌ను సంపాదించి పెటడంలో తోడ్పడాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు భారత పొగాకు కొత్త మార్కెట్లను అన్వేషించడానికిగాను అప్పుడప్పుడు విదేశాలకు ప్రతినిధి వర్గాలను పంపాలని వారు సూచించారు.

భారత్-పాక్‌ల మధ్య లాకర్ల మార్పిడి

న్యూఢిల్లీ, ఆగస్టు 28

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య లాకర్లూ బ్యాంకు కాతాలు, కాందిశీకుల నిధులూ - వీటి మార్పిడి 1961 సెప్టెంబరు 30 న జరుగుతుంది

ఈవేళ లోక్‌సభలో శ్రీ పి పి. దేవ, మరో అరుగురు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పునరావాస కల్పన మంత్రి, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా సమాధానం చెబుతూ పై విషయం తెలియచేశారు.

కిన్నెరసానిపై ప్రాజెక్టు

రు. 4 కోట వ్యయంతో నిర్మాణం

హైదరాబాదు, ఆగస్టు 29

గోదావరి ఉపనది కిన్నెరసానిపై ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి ఖర్చు రు 4 కోట్లు ఇది కొత్తగూడెంలో నిర్మింపనున్న ఎరువుల కర్మాగారానికి నీటిని ఒక కిలోమీటరు సింగరేణి బొగ్గుగనులకు నీటినిస్తుంది. ఎడమ 30,000 ఎకరాలకు నీటినిస్తారు.

8 వ శతాబ్దపు దేవాలయం

కాన్పూర్, ఆగస్టు 29

కాన్పూర్ గ్రామంలో 8 వ శతాబ్దానికి చెందిన ఒక శివుని దేవాలయం కనిపించింది. ఇటుకలతో కట్టబడిన ఈ దేవాలయం గంగానదికి సమీపంగా ఉన్న మారుమూల స్థలంలో కనిపించింది. పురాతన వస్తు పరిశోధక ప్రవీణులు దీనిని దర్శించి కాల నిర్ణయం చేశారు. (సఫెస్)

దొంగల చేతులలో కంకర కంట్రాక్టరు

విడుదలకు రు. 50 వేల షరతు

గ్వాలియర్, ఆగస్టు 29

శివపూర్ జిల్లా పతన్వారా గ్రామానికి చెందిన కంకరరాయి కంట్రాక్టరు శ్రీ ధర్మవీర్‌ను గత 25న దేవీలాల్ షికారీ దొంగల ముఠా బంధించి రు. 50 వేలు ఇస్తే అతణ్ణి విడుదల చేస్తామని బెదిరిస్తున్నారని తెలుస్తున్నది.

న్యూయార్క్ జనసమూహాల్ని ఆకర్షిస్తున్న టాగూర్ చిత్రాలు

న్యూయార్క్, ఆగస్టు 29

టాగూర్ చిత్ర ప్రదర్శన ఆసియా సమాజంవారి ఆసియా గృహంలో వేసవి యాత్రికులను, యితర విశేష యాత్రికులను విరివిగా ఆకర్షిస్తున్నది. దినిలో ముఖ్య భాగం భారతదేశ శాస్త్ర పరిశోధన మఱియు సాంస్కృతిక వ్యవహారాల శాఖవారు పునర్ముద్రణ చేసిన 40 చిత్రాలు, మిగతా వాటిల్లో శ్రీమతి ఫ్రాన్సిస్ వుడ్‌కోలియర్ పేర్కొనిన అపరైన టాగూర్ అరుదైన చిత్రాలూ, చిత్రకళా బండాలు ఉన్నవి. స్టర్జ్‌మూర్ మహాకవికి టాగూర్ వ్రాసిన లేఖలు కొన్ని, టాగూర్ అభిమానులు కొందరు ఇప్పుడు తమకొన్న కొన్ని తైలవర్ణ చిత్రాలు కూడా యీ ప్రదర్శనలో భాగాలు.

1930 లో టాగూర్ అమెరికా వెళ్ళినప్పుడు అక్కడకొన్ని చిత్రాలను వదిలి వచ్చారు....సఫెస్....

మంత్రి పర్యటన

ధర్మవరాయులు, సహకారశాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి సెప్టెంబరు 8 వ తేదీన రాత్రి 8-15 గంటలకు బయలుదేరి విజయవాడ చెళ్ళారు. తరువాత గుంటూరు తిరువతి, కోయంబత్తూరు, వళనిలలో పర్యటించి, సెప్టెంబరు 9 వ తేదీన ఉదయం 5-30 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

బీహార్‌లో వరదల బీభత్సం

పాట్నా, ఆగస్టు 29

బీహారులో వరదల ఉధృతం తీవ్రంగా ఉన్నది. గంగా, కోసి నదులకు వచ్చిన మొదటి వరద ఉధృతం తగ్గిన పక్షం రోజులకే పూర్ణియా జిల్లాలోని బరారి, కాటాలలో మళ్ళీ వరదలు వచ్చి 40 గ్రామాలను పూర్తిగా ముంచేశాయని ఇక్కడికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది

ఈ ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది వరదల ద్వారా తప్ప ఇతర విధాల రాకపోకలకు వీలులేకుండా పోయింది

దాదాపు ఒక డజను ప్రాంతాలలో గుండె లోతు నీళ్లు ప్రవహిస్తున్నాయి ప్రజలు మంచెల మీద నివాసం ఏర్పరచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

పూర్ణియా జిల్లాలోని మహానందకు కూడా వరదలు వస్తున్నట్లు తెలిసింది

మొదటి దఫా వరదలు వచ్చినప్పుడు తటుకొన్న మహేశ్‌పూరు గ్రామం యీ సారి పూర్తిగా మునిగిపోయింది గురుబజార్ కూడా ఇలాగే మునిగిపోయింది

ఇక్కడి జనపనార వర్తకులు తమ నరుకుమ గోదాములనుంచి ఖాళీ చేసి వేరే ప్రాంతాలకు చేరుస్తున్నారు.

అజాంపూరులోని 7 మైళ్ల నీటి గట్టు తెగిపోయే ప్రమాదం ఏర్పడింది.

యు. పి. లో 14 గ్రామాలకు దెబ్బ

లక్నో, ఆగస్టు 29

వివిధ జిల్లాలలో పొంగిన నదులన్నీ తగ్గుముఖం పట్టాయని అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

గోరఖ్‌పూరు జిల్లాలోని రాప్తినది తగుముఖం పట్టింది

మొత్తం 1490 గ్రామాలకు వరదల వల్ల నష్టం సంభవించింది. 4 లక్షల మంది ప్రజలు వీటివల్ల దెబ్బతిన్నారు.

మొతం 4,336 ఇండ్లకు నష్టం వాటిల్లింది 3495 ఇండ్లు పూర్తిగా కూలి పోయాయి.

7గురు మరణించారు. 458 ఎకరాల పంట ధ్వంసమై పోయింది.

గోండా జిల్లాలోని ఘాగ్రా, వర్దు నదులు ఇంకా వరదల్లోనేఉన్నాయి తరాబ్‌గంజ్ బలరాంపూరు, ఉత్రౌలా ప్రాంతాలలో 426 గ్రామాలకు వరద దెబ్బ తగిలింది. లక్షన్నర మంది ప్రజలు నష్టపడ్డారు. 1271 ఇండ్లు పాడైపోయినవి. ఒకరు మరణించారు.

బలాండర్ జిల్లాలోని యమునా నది నీటి మట్టం పెరుగుతూనే ఉంది.

బదాన్ జిల్లాలోని దేవసింగ్ నాగ్లావద నంభవించిన వరద ప్రమాదంలో 7గురు మరణించారు.

లక్నో వద గోమతి నది నీటి మట్టం 357.1 అడుగులున్నది. ప్రమాద స్థాయి 362.5 అడుగులు.

అంబాలా డివిజన్‌లో వర్షాలు

పశువుల నష్టం, ఇండ్లు కూలటం-ముగ్గురి మరణం

అంబాలా, ఆగస్టు 29

అంబాలా డివిజన్‌లో ఇటీవల పడిన వర్షాల వల్ల వచ్చిన వరదల ఫలితంగా ముగ్గురు నీటమునిగి మరణించారనీ 300 పశువులు నాశనమై పోయినవనీ కమిషనరు ప్రకటించారు.

482 గ్రామాలలో 160, 319 ఎకరాల పంట యీ వరదల వల్ల నాశనమైపోయింది రోహక్ జిల్లాలో 96 గ్రామాలు పూర్తిగా మునిగి పోయాయి.

2358 ఇండ్లు కూలిపోయినవి. కర్నాల్ జిల్లాలోనే 2 వేల ఇండ్లు కూలిపోయినవి. వరద నీటి వల్ల ప్రజలు బయటి ప్రపంచం నుండి వేరై పోయినారు. వారి నందరిని పత్రాలలోను, పాఠశాలల్లోను చేరుస్తున్నారు.

వార్తా పత్రికల పునర్ వర్గీకరణ

ఢిల్లీ పాత్రికేయుల సంఘం తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

వర్కింగ్ జర్నలిస్టులకు నూతన వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పరచాలన్న ప్రతిపాదన ననుసరించి పరిశీలించమని అఖిల భారత పాత్రికేయుల సమాఖ్యకు సిఫారసు చేయాలని నిన్న నిక్కడ జరిగిన ఢిల్లీ పాత్రికేయుల సంఘ సర్వసభ్య సమావేశం నిర్ణయించింది

ప్రస్తుతపు వేతనాల స్కేళ్ళ దృష్ట్యా వార్తా పత్రికల వర్గీకరణ జరగాలని కోరుతూ ఒక తీర్మానం చేసింది

ఢిల్లీ పాత్రికేయుల సంఘం అధ్యక్షుడుగా 1961 62 సంవత్సరానికి శ్రీ టి రామచన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ యతంద్రి భట్టాచార్‌లు ఎన్నికైనారు.

భారత దేశమంటే వ్యతిరేకత లేదు

నేపాల్ రాజు ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

తమ విధానాలను అమలు పరచిన కారణంగా తమ ప్రజలు పలు విధాలుగా పురోభివృద్ధి చెందారని నేపాల్ రాజు శ్రీ మహేంద్ర నేడు స్థానిక పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పల్లడించారు నేపాల్ రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఈ గోష్ఠిలో శ్రీ మహేంద్ర పత్రికల వారడిగిన ప్రశ్నలకు సముచితంగా సమాధానమిచ్చారు. నేపాల్ రాయబారి దుబాషీ పని నిర్వహించారు

తమ దేశంలో ఎవరో కొది మంది ఉద్రిక్తులైన ప్రజలు భారత దేశానికి విరుద్ధంగా వ్రాయటంగాని ప్రసంగించటంగాని జరిగినంత మాత్రాన, తమ ప్రజలు ఈ దేశమంటే వ్యతిరేక భావం గలవారని అనుకోవటం తప్పుఅభిప్రాయమని భారత దేశం పట స్నేహభావం నమ్మదిగా వున్నదనీ ఈసందర్భంలో శ్రీ మహేంద్ర విశద పరచారు.

గత 2 సంవత్సరాలుగా జనరల్ సుబరన్ భారత దేశంలోనే వున్నారనీ, భారత ప్రధానితో వారు జరిపిన చర్చల సర్వసమానం ఉభయదేశాలకు ప్రయోజనకరమైనదని వీరు తెలియ జేశారు.

నేపాల్, భారత సరిహద్దు ప్రాంతాలలో ప్రస్తావిస్తున్న తమ సమస్యలు నామమాత్రమనీ, భారత దేశంతో గూడా యిక చర్చలు సాగనున్నాయనీ వివరించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం తమ దేశానికి తగిందికాదని మహేంద్ర అభిప్రాయం వ్యక్తీకరించారు.

శ్రీ నెహ్రూ తమతో ఎప్పుడూ స్నేహపూర్వకంగానే వున్నారనీ, యిప్పుడు గూడా ఎక్కువ స్నేహంగానే వున్నారనీ తెలియ జేశారు.

నదిలో దోనెమునక

ముగ్గురి మృతి

కొట్టాయం ఆగస్టు 29

ఇక్కడికి 25 మైళ్ల దూరంలో గత చంగనూర్ సమీపాన కల్లపెరి పద్ద నది చాటు తుండగా జరిగిన దోనెప్రమాదంలో ఇద్దరుస్త్రీలతోపాటు ముగురు మునికి పోయినట్లు తెలుస్తున్నది. బోటులోని మిగత అరుగుర్ని రక్షించారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయం పునర్వ్యవస్థీకరణ

హైదరాబాద్, ఆగస్టు 29

సహకార సంఘాల రిజిస్ట్రార్ కార్యాలయాన్ని యితర డైరెక్టరేట్ స్థాయికి తెచ్చేందుకు పొదువు కమిటి చేసిన సిఫారసులకనుగుణంగా కొన్ని ఉద్యోగాలను రద్దు చేసి మొతం 28 సెక్షన్లలో యీ కార్యాలయాన్ని అర్థంలో పునర్వ్యవస్థీకరించడానికి ప్రభుత్వం ఆదేశించింది ప్రతి సెక్షన్ కొక సూపరింటెండెంట్, యిద్దరు క్లర్కులు, యిద్దరు జూనియర్ ఇన్స్పెక్టర్, క్లర్కులు తక్కవిధ్రేతే ఇద్దరు యల్. డి. సి. లు వుంటారు. యీ కార్యాలయంలో గల ఫోటోగ్రాఫర్ ఉద్యోగాన్ని రద్దు చేస్తూ ప్రచార కార్యక్రమాన్ని సమాచార పౌర సంబంధముల శాఖకు మార్చాలిందిగా కూడా ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

లలితకళల కళాశాల విద్యార్థి సంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్: ఆగస్టు 29

స్థానిక ప్రభుత్వ లలితకళల, వాస్తుశిల్ప కళాశాల్ల విద్యార్థి సంఘ కార్యనిర్వాహక వర్గ వార్షిక ఎన్నికలు గత 24 న జరిగాయి.

సర్వశ్రీ మొయినుద్దీన్ సజన్‌లాల్ అధ్యక్షులు, శ్రీమతి కవితా దేశేకర్ ఉపాధ్యక్షులు, వెంకటయ్య కార్యదర్శి, కమల్ అహమద్, సంయుక్త కార్యదర్శి బి లక్ష్మణరావు కోశాధికారి. ఇస్దిసార్ ఫరూక్ కళాశాల నాయకుడు ప్రభృతివర్గం ఎన్నికయింది.

రోడ్డు రవాణా సిబ్బంది కోర్కెల దినం

:(o):

వేతనాల స్కేళ్ళు సవరించాలని విజ్ఞప్తి

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సిబ్బంది, సర్వజనీక సిబ్బంది ఈనెల 31న "కోరికల దినం" జరపాలని నిశ్చయించి నట్లు సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యల్ అంజయ్య నేడు పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

కొత్తగా ఏర్పడిన జీతాలూ, భత్యాలూరద్దుచేసి పాత్రవేతన భత్యాలను అమలు పరచటం అవసరమని శ్రీ అంజయ్య తెలియజేశారు

కేంద్ర వేతన సంఘ సిఫార్సుల ప్రకారం మునుపటినిజాం ప్రభుత్వ రెవ్వెన్యిబ్బందికి యిచ్చినట్లే రోడ్డు రవాణా సిబ్బందికి జీతభత్యాలు యిస్తేందుకై 1947 నాటి నిష్పత్తి మయిందన్నారు శ్రీ అంజయ్య ప్రభుత్వ, పెట్రోలు రంగాల్లో పరిస్థితులు మెరుగుపడినా గూడా ఈ సంస్థ సిబ్బందికి మేలు చేయటం వామమాత్రంగా గూడా సమంగా జరగకపోగా పాతవాటికంటే చాలా తక్కువైన జీత భత్యాలను నూతనంగా అమలుపరచటం జరిగిందని వీరు వివరించారు కొత్త స్కేళ్ళ మూలంగా నూతనంగా ఉద్యోగాల్లో చేరిన సిబ్బందికే గాక, పాత వద్దతులు ననుసరించి జీత భత్యాలు పొందుతున్నవారుగూడా ప్రమోషన్ల సమయంలో నష్టపోవటం సంభవిస్తున్నదని వీరు తెలియజేశారు.

సిబ్బందిలో ఈ నూతన విధానం అసంతృప్తి రేకెత్తించిన కారణంగా రెండేండ్లపాటు తాత్కాలికంగా జీతాలు పెంచేటట్లుగా యాజమాన్యం సిబ్బంది ఒక ఏర్పాటు వంగీకరించటం జరిగిందన్నారు.

సంస్థ నికర లాభం రు. 58 5 లక్షలు గత ఆర్థిక సంవత్సరంలో వున్నప్పుడు సిబ్బంది కోర్కెలను తీర్చేందుకు తగిన స్థోమత వున్నట్లుగా రుజువయినట్లే అన్నారు శ్రీ అంజయ్య.

సిమెంటు మొదలైన పరిశ్రమలలో పని జీవన ప్రమాణాన్నిబట్టి భత్యం పెంచటం సముచితమని నేటి అధిక జీవన ప్రమాణాల దృష్ట్యా కనీస భత్యం కనీసం రు 10 అయినా పెంచాలనీ, అంజీ కనీస వేతనం రు 90 వుండాలనీ తమ సంఘం సంవత్సరం నూరించినట్లు శ్రీ అంజయ్య వ్యక్తీకరించారు

సిబ్బందిసంఘ విజ్ఞప్తి పత్ర సూచనలు

కరువుభత్యం అసలు జీతంలో కలిపివేయాలనీ 4వ తరగతిసిబ్బంది జీతం రు 40-60నుండి రు 50-70కి వార్డ్ బాయ్, అసిస్టెంట్ వార్డర్ల జీతం రు. 80-160 నుండి రు. 155-225 కు పెంచాలనీ సిబ్బంది సంఘం విజ్ఞాపన పత్రంలో కోరుతూవున్నది

డ్రైవర్లకు ట్రాఫిక్ రెగ్యులేటర్ వదనులు లభించే ఏర్పాటు చేయాలనీ, డిపో గుమాస్తాల 3వ తరగతి టి టి ఐ జీతాలు పునర్వ్యవస్థీకరించబడాలనీ మూడవ తరగతి టి టి ఐ లకు 4వ తరగతివలకు ఉద్యోగులకూ బత్తెం పెంచాలనీ, గృహ వసతి కల్పించబడాలనీ మెకానికల్ విభాగంలో పర్యవేక్షకాధికారుల పదవులు మరిన్ని చేయాలనీ తదితర పలుకోర్కెలు ఈ పత్రంలో పెర్కొనటం జరిగింది

మొతం 6 500 మంది సంస్థ సిబ్బందిలో దాదాపు 5 వేల మంది ఈ సంఘంలో సభ్యులనీ, వీరిలో 4 వేల మందికి పైగా నూతన స్కేళ్ళ అమలు వల నష్టపడిన వారేననీ ఈ పత్రం వివరించింది.

పత్రికా ప్రతినిధులతో శ్రీ అంజయ్య జరిపిన ఈ సమావేశానికి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అబ్రహాం పర్యవేక్షుల సంఘ ప్రతినిధిగా శ్రీ కాశీ గూడా హాజరైనారు

పంజాబీ సుబాకు నాందేడ్ గురుద్వారా ఉపాధ్యక్షుని మద్దతు

హైదరాబాద్, ఆగస్టు 29

నాందేడ్ గురుద్వారా ఉపాధ్యక్షుడు సర్దార్ గురుముఖ్ సింగ్ ప్రత్యేక పంజాబీ రాష్ట్ర నిర్మాణం జరగాలన్న వాదాన్ని బలపరచారు కేంద్ర ప్రభుత్వం మాస్టర్ తారా సింగ్ దృక్పథాన్ని అంగీకరించి అమూల్యమైన అయన ప్రాణాన్ని కాపాడాలని లేని పక్షంలో రాగల ఫలితానికి కేంద్ర ప్రభుత్వ మే బాధ్యతవాగలదని అయన అన్నారు

భువనేశ్వర్, ఆగస్టు 29

తృతీయ పర్యాళిళ కాలంలో కలకత్తా మద్రాసు జాతీయ రహదారిపై ఏడు నదీ వంతెనలను నిర్మించాలని ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించినది.

హౌస్ సర్జన్లకు ఉపకార వేతనం

మంత్రికి విజ్ఞాపన పత్రం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 29

ఆంటనగరాల్లోని వివిధ వైద్యాలయాల్లో పనిచేస్తున్న హౌస్‌సర్జన్లకు సంబంధించిన వివిధ సమస్యలు పొందువరచ బడిన ఒక విజ్ఞప్తి పత్రాన్ని నేడు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు సమర్పించటం జరిగింది.

హౌస్ సర్జన్స్ అందరికీ సముచిత ఉపకార వేతనాన్ని ప్రభుత్వం మంజూరు చేయాలని ఈ పత్రంలో పేర్కొనటం జరిగింది.

హైదరాబాద్ హౌస్ - సర్జన్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. రాజారాం. కార్యదర్శి డాక్టర్ వైద్యనాథం నాయకత్వాన ఆరోగ్యశాఖ మంత్రిని దర్శించిన ప్రతినిధి బృందం పై పత్రాన్ని వారికి అందజేసింది.

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులసమావేశం

హైదరాబాద్, ఆగస్టు 29

స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల తృతీయ చతుర్థ ప్రాంతీయ సమావేశాలు విజయవాడ, విజయనగరంలో గత 18, 21 తేదీలలో జరిగాయి ఈ సమావేశాలను రాష్ట్ర [illegible] సంఘం నిర్వహించింది

శ్రీమతి వివేకానందదేవి అధ్యక్షతన విజయవాడ రామమనోహర గ్రంథాలయంలో జరిగిన సమావేశానికి గుంటూరు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధులు హాజరయ్యారు.

త్యాగ నిరతితో తృతీయప్రణాళిక విజయానికి ఈ సంస్థలు కృషి చేయాలని కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం సభ్యురాలు శ్రీమతి పార్వతీదేవి తమ ప్రసంగంలో అన్నారు.

రాష్ట్ర సంఘ సభ్యురాలు శ్రీమతి డి లక్ష్మీబాయమ్మ వందన సమర్పణతో సమావేశం ముగిసింది

విశాఖపట్టణ ప్రాంత సమావేశం విశాఖపట్టణం సర్క్యూట్ భవనంలో జరిగింది

సంఘ ఉపాధ్యక్షురాల

హాట్లైన్ వివాదంపై భారతదేశ వైఖరి

సంపూర్ణంగా బలపరుస్తున్నట్టు ఆసియాఫ్రికాదేశాల సమాఖ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 29

చైనా - భారతదేశాలమధ్య తలెత్తిన సరిహద్దు వివాదంపట భారతదేశం అనుసరిస్తున్న వైఖరి సహజమైనదని, సహజ, చారిత్రక న్యాయచట పరమైన సాక్ష్య ధారాలను చూపెడుతూ భారతదేశం వాదిస్తున్నదనీ ఆ వాదనను తాము బలపరుస్తున్నామని ఆసియా ఫ్రికా సమాఖ్య కార్యవర్గం ప్రకటించింది.

ఆసియాఫ్రికా సమాఖ్య కార్యవర్గ సమావేశం నిన్న నిక్కడ జరిగింది వంద్రిదింపులు, సామరస్య ధోరణులను అవలంబించి సరిహద్దు వివాదాన్ని భారత్, చైనాలు పరిష్కరించుకోగలవనే ఆశాభావాన్ని కార్యవర్గం వెలిబుచ్చింది.

ఆసియాఫ్రికా సమాఖ్య ప్రాముఖ్య ప్రమేయంలేని సంస్థ ఆసియాఫ్రికా దేశాలమధ్య సన్నిహితమైత్రి బంధాలను పెంపొందించడానికి కృషిచేస్తుంది. వలస తత్వ నిర్మూలన సమాఖ్య ప్రధానాశయం భారతదేశ భూభాగాలను చైనా ఆక్రమించుకోవటం ఒక్క భారతదేశాన్నే కాక ఆసియా దేశాలన్నిటిని ఆందోళన పరుస్తున్నదని కార్యవర్గం ఆమోదించిన తీర్మానం పేర్కొంది భారతీయ భూభాగాలలోకి చైనా చొచ్చుకువచ్చిందనీ ఈ చర్యల వలన చైనాదురాక్రమణదేశాలు, సామ్రాజ్య విస్తరణా కాంక్ష బహిరంగమయ్యాయనీ ఆ తీర్మానం స్పష్టీకరించింది అంతేకాక ఆసియాదేశాల స్వీయ స్వాతంత్ర్యాలకు ప్రమాదం ఏర్పడిందనీ అందువలన ఈ ప్రమాదాన్ని సంఘటితంగా ఎదుర్కొన వలసిన అవసరం ఆసన్నమైనదనీ తీర్మానం వివరించింది.

ప్రణాళికా శాఖ మంత్రి పర్యటన

హైదరాబాదు ఆగస్టు 28

ప్రణాళిక శాఖా మంత్రి శ్రీ పిడతల కిషన్‌గారెడ్డి సెప్టెంబరు 4 వ తేదీన ఉదయం గం 10-5 లకు మద్రాసు వెళ్లారు. తరువాత బొమ్మనముద్రం, పిత్తూరు, చంద్రగిరి, తిరుమల, కోడూరు రాజంపేటలలో పర్యటించి సెప్టెంబరు 7 వ తేదీన సాయంత్రం 5-30 గంటలకు హైదరాబాదు తిరిగి వస్తారు.

వసుధైక ప్రభుత్వం

సోషలిస్టుల కృషి

లక్నో ఆగస్టు 28

వసుధైక ప్రభుత్వం ఏర్పాటుకు విశ్వ వ్యాప్తంగా కానసోల్లంఘనోద్యమం కొనసాగించాలని భారత సోషలిస్టు పార్టీ తన విదేశాంగ విధాన ప్రణాళికలో పేర్కొన్నది

ప్రపంచాభివృద్ధి సంస్థను నెలకొల్పటంలో తమపార్టీ తీవ్రకృషి చేస్తుందని వీరు తెలిపారు

గోవా స్వాతంత్ర్యోద్యమానికి పాటుపడే విప్లవ శక్తులకు మద్దతుగా తమ పార్టీ ఉండగలదని కూడా ప్రకటించారు.

టిబెట్ స్వీయాధిపత్యాన్ని భారత ప్రభుత్వం గుర్తించక పోతే భారత చైనా సరిహద్దుగా మెక్‌మాహన్ రేఖ బదులు కైలాస్, మానసరోవర్‌లను గురించి వలసి వస్తుందని ఈ ప్రణాళికలో సోషలిస్టు పార్టీ హెచ్చరించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కాస్టిక్ సోడా ఫ్యాక్టరి

రజిక మహాసభ తీర్మానం

విజయవాడ, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్‌లో ఒక కాస్టిక్ సోడా ఫ్యాక్టరిని నెలకొల్పాలనీ, బాకరీ ఇనాములకు వెంటనే పట్టాలు ఇవ్వాలనీ అలా బాకరీ చేయించుకొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ద్వితీయ రజక మహాసభ మొన్న తీర్మానించింది శ్రీ పెనుమాక శ్రీరాములు అధ్యక్షతను యీ మహాసభ జరిగింది.

మహాసభ అనంతరం ఊరేగింపు బహిరంగ సభ జరిగింది

శ్రీ యల్. గోవిందరాజులు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ జోన్నభట్ల సత్యనారాయణ సభను ప్రారంభించారు

విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కె రాజశేఖరరావు సభలో పసంగించారు

కాకాల్కి రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్, శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరావు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసన సభా ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య, శ్రీ డాంగే మున్నగువారు సందేశాలు పంపించారు

శ్రీ మంటపాల వెంటేశ్వర్ భాగవతార్ హరికథ. శ్రీ రామ బుర్రకథ దళంవారి బుర్రకథ జరిగాయి

అంధ్ర ప్రదేశ్‌లో ఒక కాస్టిక్ సోడా ఫ్యాక్టరిని నెలకొల్పాలనీ ప్రతి తాలూకాలో ఒక రజక హాస్టలును ఏర్పాటు చేయాలని మహాసభలో తీర్మానించారు.

పబ్లిక్ రంగంలో పెట్రోలు పరిశ్రమ

ఇటలీతో ఒప్పందం కుదిరినట్లు లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 29

ప్రభుత్వ రంగంలో పెట్రోలు పరిశ్రమాభివృద్ధికి సంబంధించి ఇటాలియన్ ఆయిల్ ఏజన్సీతో ఒప్పందం కుదిరిందని లోక్‌సభలో నేడు మంత్రి శ్రీ మాలవీయా ప్రకటించారు.

ఒడంబడికపై యీ సాయంత్రమే సంతకాలు జరుగనున్నాయనిగూడా వారు తెల్పారు.

ఈ ఒప్పందం ప్రకారం తృతీయ ప్రణాళికాకాలంలో యీ ఇటాలియన్ సంస్థ 10 కోట్ల డాలర్ల సహాయం లభింపజేస్తుంది

ఇదిగాక కచ్ ప్రాంతంలో మూడు గనుల అన్వేషణ పథకానికి 20 లక్షల డాలర్లు సహాయం చేయుటకు సిద్ధంగా వున్నదనీ, ఆ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ శ్రీ మలవీయా ప్రకటించారు. ఈ విషయంలో ఒక నిరయానికి రావడంతోనే అక్కడ మూడు గనుల అన్వేషణకు సంబంధించిన తొలి చర్యలు ప్రారంభం కావడానికి సహజ ఇంధనాల మంత్రిత్వశాఖ ఆదేశించగలదన్నారు.

కచ్ ప్రాంతంలో మూడు గనుల అన్వేషణ విషయంలో ప్రభుత్వ ప్రతిపాదనలు ఇటలీ కంపెనికి అంగీకృతం కాని పక్షంలో సహాయాన్ని మాత్రంపై తిరిగి కొత్తగా సంభాషణలు ప్రారంభ మవుతాయని శ్రీ మాలవీయా తెల్పారు

ఇటలీ సంస్థతోకుదిరిన ఒప్పందం ప్రకారం, బరౌనీ నుంచి ఢిల్లీకి, కలకత్తాకు నూనె సరఫరాకు గొట్టపు కాల్వయి యేర్పాటు చేస్తారు

విధాన సభకే శ్రీ సంజీవయ్యపోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 28

తాను లోక్‌సభకు పోటీ చేస్తానన టం తప్పని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడిక్కడ విలేకరులతో అన్నారు

రాష్ట్ర విధాన సభకు పోటీ చేయాలని ఇదివరకే నిరయం గకొన్నామని ఆదేవ్రకారం నామినేషను కూడా దాఖలు చేశామని ఆయన అన్నారు. అందువల్ల తాను లోక్‌సభకు పోటీచేస్తున్నాడనటం నిజంకాదని ఆయన అన్నారు

మెట్రిక్ తూనికల వాడకం

వ్యాపారులకు హెచ్చరిక

హైదరాబాద్ ఆగస్టు 28

మెట్రిక్ తూనికలు ఉపయోగించుటలో వ్యాపారస్తులు అనుచిత లాభాలు తీస్తున్నారనీ, ముఖ్యంగా 200 100 50 10 గ్రాముల తూనికలను వరుసగా పాటిస్తూ [illegible] మోసంగా చెప్పుతున్నారని ప్రజలు [illegible] చేస్తున్నారు. 1958 ఆంధ్రప్రదేశ్ తూనికలు, కొలమానముల (అమలు) చట్టం క్రింద యిది నేరంగా పరిగణించ బడుతుంది.

పై చట్టంలోని 33వ సెక్షన్ ప్రకారం నేరస్థులు శిక్షించబడతారని తూనికలు కొలమానముల శాఖ వారు హెచ్చరిస్తున్నారు.

బెర్లిన్‌పై ప్రాక్పశ్చిమ సమావేశం

జర్మనీ విదేశాంగ మంత్రి సూచన

బాన్ ఆగస్టు 28

త్వరలో ప్రాక్పశ్చిమ చర్చలు ప్రారంభించాలని పశ్చిమ రాజ్యాలు రష్యాకు ప్రతిపాదించగలవని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి డాక్టర్ హీనరిచ్ వాన్ బ్రెంటానో నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

బర్మా ద్వితీయ ప్రణాళిక

రంగూన్, ఆగస్టు 28

బర్మా జాతీయాదాయంయుద్ధాత్పూర్వపు స్థాయికి చేరినా, తలసరి ఆదాయం మాత్రం అవాటికన్నా ఇంకా తక్కువస్థాయిలోనే ఉన్నదని బర్మా ద్వితీయ చతుర్థప్రణాళికను ప్రతినిధుల సభకు సమర్పిస్తూ ఆర్థికమంత్రి శ్రీ తాకిసిటిన్ అన్నారు.

1960-61 లో 6284 మిలియను రూపాయల ఆదాయం ఉన్నది. దానిని 1964-65 కు 7902 మిలియను రూపాయలకు పెంచాలని యీ ప్రణాళిక లక్ష్యం.

ఈ ప్రణాళికను అర్థికమంత్రి ఆగస్టు 24 న ప్రతినిధుల సభకు సమర్పించారు.

భారత గగనసీమ అతిక్రమణ

ఆరునెలల్లో 5 సార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

గత ఆరునెలల్లో ఐదుసార్లు భారత గగనసీమను చైనా విమానాలు అతిక్రమించాయనీ, యీ విషయమే చైనా ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం అనమ్మతి తెల్పిందనీ రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ తెల్పారు.

భారతగగన సీమను చైనా విమానాలు అతిక్రమించాయన్న విషయాన్ని చైనా ఏరాకరించిందన్నారు.

నవీపేటలో సిమెంటు కొరత

డిస్ట్రిబ్యూటర్ అక్రమ కార్యకలాపాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 29

ఈ గ్రామంలో సిమెంటు డిస్ట్రిబ్యూటర్ ఒక్కడే వున్నాడు అయినకు సిమెంటు ఎప్పుడు వస్తుందో అ సిమెంటును ఆయన ఎప్పుడు ఏ విధంగా విక్రయిస్తాడో ఎవ్వరికి తెలియదు సిమెంటు కావాలని ఎవరేనా వెళ్ళి అడిగితే "నాదగ్గర సిమెంటు లేదు" అని జవాబిస్తూ వుంటాడు

సిమెంటు వచ్చినప్పుడు ఆయన దగ్గరకు వెళ్ళి అడిగినా ధర విపరీతంగా జెబుతాడు అంత ధరేమిటని అడిగితే సిమెంటేలేదు పొమ్మంటాడు డిస్ట్రిబ్యూటర్‌పై అజమాయిషీలేదు అందువలన ఇష్టంవచ్చినట్టు ప్రవర్తిస్తాడు

అయితే డిస్ట్రిబ్యూటర్ కు సిమెంటు నిర్మాణకాలాలలో అందుతూనే వున్నది లాభాలనార్జించాలనే దురాశతో విపరీతమైన ధరలు జెబుతున్నాడు సిమెంటు కొనుగోలుదార్లు నానా ఇబ్బందులూ పడుతున్నారు

కనుక, ఈ జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం కల్పించుకొని ఇక్కడి పర్మిట్‌ల పద్ధతిని అమలు లో పెట్టాలి నవీపేట పంచాయతీసమితి అధ్యక్షునికి కాని నవీపేట బ్లాకుడెవలప్‌మెంటు అధికారికి కాని పర్మిట్‌లను జారీచేసే అధికారాన్ని ఇవ్వాలి తనకు సిమెంటు అందగానే ఎంత వచ్చినదీ ఈ అధికారులకు తెలియజేయనీ పర్మిట్‌లు వున్న వారికే సిమెంటు అమ్మేటట్లు సిమెంటు డిస్ట్రిబ్యూటర్‌ను ఆదేశించాలి.

వరదల నివారణ పథకాలు

ఒక్కొక్క నదికి ఒక్కొక్క రకంగా ఉండగలదని లోక్‌సభలో శ్రీ హాతీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

వరదలను నివారించాలంటే ఒక్కొక్క నదికి ఒక్కొక్క పథకం అవసరమవుతుందని లోక్‌సభలో వరదలపై జరిగిన చర్చ సందర్భంలో నీటి పారుదల శాఖ ఉపమంత్రి శ్రీ జె. యల్. హాతీ అన్నారు.

రెండు మూడు సందర్భాలలో తప్ప వరదల నివారణకై ప్రభుత్వం తీసుకొన్న చర్యలన్నీ సఫలమైనాయని అన్నారు.

అంతర్రాష్ట్రీయ నదుల విషయంలో నదీలోయ అభివృద్ధి పరిశీలనకు నది సంఘాలను నెలకొల్పాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ, ఇలాంటి సంఘాలను నెలకొల్పేందుకు ఇప్పటికప్పుడే తగిన చర్యలు కూడా ప్రభుత్వం తీసుకొన్నదనీ ఆయన అన్నారు

వివిధప్రాంతాలకు సంబంధించిన సభ్యులు తమ తమ ప్రాంతాలలో వరదలవల్ల సంభవించిన ఆస్తి ప్రాణనష్టాన్ని వివరించారు పథకాలు కార్యక్రమాలు తగినంతగా లేవనీ వరదబాధితులకు ఉపశమనం కల్పించేందుకు, వారికి సహాయం చేసేందుకు అనుసరించవలసిన విధానాన్ని సడలించాలని సభ్యులు సూచించారు

వరదల నివారణకు ప్రణాళికలో కేటాయించిన మొత్తం చాలదన్నారు.

ఈ సందర్భంలో మైసూరు సభ్యుడు ఒకరు కావేరి, కృష్ణానదుల విషయాన్ని ప్రస్తావించి, గుల్బర్గా సంఘం నివేదికకోసం ఎదురుచూడకుండా పని సాగించాలన్నారు.

కావేరినది సమస్యపై సుప్రీం మైసూరు ముఖ్యమంత్రులను కేంద్ర నీటి పారుదల మంత్రికలుసుకొని చర్చించాలనీ ఆ వివాదం పరిష్కారం కాగలదనీ శ్రీ హాతీ అన్నారు.

రైలుపట్టాల విషయంలో స్వయంపోషకత్వం

రెండేళ్లలో సాధ్యమని ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 29

రైలుపట్టాల విషయంలో మరో రెండేళ్లలో (1963 64 కు) భారతదేశం స్వయంపోషకం అవుతుందని లోక్‌సభలో రైల్వే ఉపమంత్రి శ్రీ పానాచాంద్‌జాన్ నేడు ప్రకటించారు. ప్రస్తుతానికి దు 687 లక్షల రూపాయల విలువగల రైలుపట్టాలకై పోలండ్, చెకోస్లోవేకియాలకు ఆర్డర్లు యిచ్చినట్లుగూడా వారు తెల్పారు.

అసలు సమస్య ప్రక్కకునెట్టివేత

తారాసింగ్ వ్యాఖ్య

అమృత్‌సర్ ఆగస్టు 29

పిక్కల పట్ల వివక్ష చూపుతున్నారన్న ఆరోపణపై విచారణకు ఉన్న అధికార సంఘాన్ని విస్తరిస్తామని ప్రధాని [illegible] ప్రతిపాదన పట్టిదగ్గా ఉన్నదని మాస్టర్ తారాసింగ్ నేడు అన్నారు. సంఘటితమైన మార్గం సూత్రప్రాయంగా అంగీకరించే వరకు పనేను నిరాహారదీక్షను విరమించను" అయన అన్నారు.

పచ్చ ఐదేండ్లలో ఆంధ్రకు 2 లక్షల 50 వేల కదుళ్లు

కేంద్రం కేటాయించిన వైనం

న్యూఢిల్లీ ఆగస్టు 29

తృతీయ ప్రణాళికలో కేంద్రం కేటాయించిన కదుళ్ళ వల్ల [illegible] పొందగలవ

జనాభా దామాషాపైన ప్రస్తుతం ఉన్న కదుళ్ల సంఖ్యపైన ఆధారపడి యీ కేటాయింపు జరిగింది ఈ ప్రాంతి పదిక ప్రకారం రాష్ట్రాలను అయిదు రకాలుగా విభజించారు. అదనపు రాష్ట్రం, బాలా ఎక్కువ లోటున్న రాష్ట్రం, ఒకే మాదిరిలోటున్న రాష్ట్రం అని ఇలాగా విభజించారు.

ఆంధ్ర బీహారు, ఉత్తర ప్రదేశ్‌లు బాలా ఎక్కువగా లోటున్న రాష్ట్రాల క్రిందికి వస్తాయి ఒక్కొక్క రాష్ట్రానికి రెండున్నర లక్షల కదుళ్లను కేటాయించారు.

ఒక్కొక్క విభాగానికి 12 వేల కదుళ్లు ప్రాతిపదికపై. ఒక్కొక్క రాష్ట్రంలో 20 కన్నా ఎక్కువ నూలు మరిలను నెలకొల్పుతారు.

రాష్ట్ర ప్రభుత్వాలు సిఫారసు చేసిన వారికి యీ మిల్లులను నెలకొల్పటానికి లైసెన్సులు ఇస్తారు

కేంద్రం కేటాయించిన కదుళ్లను ఉపయోగించుకోవేందుకు ఎవరూ ముందుకు రాకపోతే, కేంద్రం వీటిని ఇతరులకు కేటాయిస్తారు.

ఫ్రెంచివారిపై ద్విముఖ పోరాటం

అల్జీరియా జాతీయ పార్లమెంటు నిర్ణయం

ట్యూనిస్ ఆగస్టు 29

అల్జీరియాలో ఫ్రాన్సు వ్యతిరేక పోరాటాన్ని తీవ్రంగా సాగించాలని అల్జీరియా జాతీయ పార్లమెంటు నిర్ణయించింది ఈ పోరాటం ద్విముఖంగా వుంటుంది. అల్జీరియా గడపపై ఫ్రెంచి వ్యతిరేక పోరాటం సాగుతుంది దాత్యరంగంలో ఇతరదేశాలనుంచి ఆర్థిక రాజకీయ నైతిక పరమైన సంపాదించడానికి కృషి జరుగుతుంది పార్లమెంటు సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో ఇలావుంది ప్రజాబలాన్ని సమకూర్చుకొని అల్జీరియాలో ఫ్రాన్సు వ్యతిరేక పోరాటాన్ని తీవ్రంగా అమలు చేయాలని అల్జీరియా విప్లవ జాతీయ సమితి (పార్లమెంటు) నిర్ణయించింది.

Buy 100% PURE Krishna COFFEE POWDER
VISIT SRI KRISHNA COFFEE WORKS
OPP. 'SUKHARIYAS' SECUNDERABAD.

భద్రతను, నాణ్యతకు జూపిటర్

అన్ని రకాల ఉక్కురోలింగ్ షటరు పెక్షన్ విండోలు తలుపులు గ్రిల్స్ మొదలైనవి

తయారుచేయువారు:
జ్యూపిటర్ రోలింగ్ షటర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
7/176, బాకారం, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-చిట్ టెండరునోటీసు

సీలు చేయబడిన టెండర్లు రిజిష్టరు అయిన కంట్రాక్టర్లు గాని లేక కంపెనీలనుండిగాని దిగువనుదహరించిన పనులకొరకు తీసుకొనబడును.

నెం	పని పేరు	కంట్రాక్టరు పొమ్ము	కంట్రాక్టరు పద్ధతి	తర్వాత డబ్బు	టెండరు ఫారం ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1.	కరీంనగరం మహాదేవపురం రోడు మైలు 2 నుండి 10 వరకు 1/2" స్ట్రీ డ్రోబిడ్ చిప్పతో పర్ఫేస్ డ్రెస్సింగుచేయుట కరీంనగరం జిల్లా	రు. 1,11,119	లం॥సం॥	రు 2778/-	రు. నప్రై. 1122	6 మాసములు

1. టెండర్లు దినం 20 9-61 మధ్యాహ్నము 3 గం॥ల వరకు తీసుకొనబడి అదే దినము గం॥ 3-30 లకు తెరువ బడును.
2. టెండర్ ఫారములు వగైరాలు దినం16-9-61 నుండి 19 9 61వరకు ఆఫీసు పనిచేయు కాలములో సెలవు దినములు మినహా పొందవచ్చును. ఇట్టి పైకము ట్రెజరీకి గాని బ్యాంకు చలాను ద్వారా గాని దాఖలు చేయవలెను.
3. ఇన్‌కంటాక్సు సర్టిఫికెట్లుపొందిన కంట్రాక్టర్లు, మరియు కంపెనీలు టెండర్లు దాఖలు చేయవచ్చును.
4. యం. డి.యస్ యస్. మరియు ఇండియన్ కోడ్ ఆఫ్ ప్రాక్టీసును అనుసరించి పని పూర్తి చేయవలెను
5. టెండర్లు దాఖలు చేయు కంపెనీలు తాము పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలెను.
6. పోస్టుద్వార టెండరు ఫారములు తెప్పించుకొన దలచినవారు పోస్టు ఛార్జీలు దరఖాస్తునెంట ముందుగానే పంపవలెను. సకాలములో టెండరు ఫారములు ఏ కారణమువల్లనైనను చేరని ఎడల ఆ బాధ్యత డిపార్టుమెంటుపై నుండదు

[పి. చందర్‌రావు]
మావరంటెండింగు ఇంజనీర్ పి డబ్ల్యు డి
వరంగల్ సర్కిల్ హన్మకొండ

సహనాన్ని కోల్పోనకండి!

ఆనారోపోటోగ్రాఫ్ యస్ యస్ యస్ ఇంతకన్నా వాడికి అనందాన్నివ్వే చిత్రాన్ని చూడగలరా అయ్యా

శంకర్ జైకిషన్ సమకూర్చిన 9 మనోహరమైన పాటలు కోరస్‌లో వంతరంగులలో చూపే అందమైన 100 మంది అమెరికన్ వనితల జలక్రీడలు మిమ్ము మంత్ర ముగ్ధులు చేస్తాయి.

మోహన్ సేగల్ సమర్పించు

★ కరోడ్‌పతి ★

కిషోర్‌కుమార్, శశికళ, కుమకుమ్, కె.ఎన్ సింగ్, రాధాకిషన్, అనూప్‌కుమార్, అలోక్‌కుమార్.

శుక్రవారం, సెప్టెంబరు 1వ తేదీ నుంచి

దిల్‌షాద్ ★ మినర్వా

హైదరాబాద్ — శుక్ర శని ఆదివారాలలో 4 ఆటలు 12.15 3.15 6.15 9.30

సికిందరాబాద్ — శుక్ర శని ఆదివారాలలో 3 ఆటలు 3.15, 6.15, 9.30

— రంజీత్ మోహతా అండ్ కో —

సెప్టెంబరు 1 వ తేదీన మ్యాట్నీతో విడుదల!

"వర్మలక్ష్మి వ్రతం"లోని విశేషమేమిటో చాటే పౌరాణిక చిత్రం....

విఠల్ ప్రొడక్షన్స్ వారి

వరలక్ష్మి వ్రతం

నిర్మాత, దర్శకుడు: బి విఠలాచార్య

టీటులు: అంజలీదేవి, రాజనాల, బాలకృష్ణ, యుక్తమల, సత్యనారాయణ, కృష్ణకుమారి, మిక్కిలినేని, అదోనిలక్ష్మి, అన్నపూర్ణ.

దీపక్ ★ చిత్ర

హైదరాబాద్ — రోజు 3 ఆటలు: 2.30 6.00 9.30

సికిందరాబాద్ — శుక్ర శని ఆదివారాలలో 3 ఆటలు: 2-30, 6.00, 9-30.

మాస్టర్ కంబైన్స్ - వరంగల్

— పూర్ణ రిలీజ్ —

కమ్యూనిస్టు చైనాకు సమితి ప్రాతినిధ్యం

రాబోయే సమావేశంలో ప్రధాన చర్చనీయాంశమయే సూచన

ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశంలో, చైనాకు సమితిలో ప్రాతినిధ్యంపై చర్చ వచ్చినప్పుడు, యీ విషయాన్ని చర్చించకుండా అవరోధం కల్పించాలనే భావాన్ని అమెరికా వదులుకున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇతర ప్రతినిధులనుకూడా సంప్రతించిన మీమట అమెరికా యీ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో 80 అంశాలు చర్చకు రానున్నవి. వీటిలో చైనాకు సమితి సభ్యత్వం అనే అంశంలేదు. అయినా యీఅంశం చర్చకురావచ్చునని కొంటున్నారు.

సార్వత్ర సంఘం సిఫారసులను త్రోసివేయటానికి ఇదివరలో అనేక ప్రయత్నాలు జరిగాయి.

కమ్యూనిస్టు చైనా ప్రతినిధికి సమితిలో సభ్యత్వం లభించకుండా చేసే ప్రయత్నాలు జయప్రదం కాగలవనే అమెరికా భావిస్తున్నట్లు అభిజ్ఞ వర్గాలలో అన్నారు.

ఇది వరలో అనేక మంది ప్రతినిధులు యీ అంశాన్ని సమితిలో చర్చించాలని కోరినంత మాత్రాన, వారంతా కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం కల్పించడానికి సుముఖంగా ఉన్నారనిభావించడానికి వీలులేదని కూడా అమెరికా భావిస్తున్నదని వారన్నారు.

ఈ సమస్యను పరిష్కరించాలంటే మూడింట రెండు వంతుల మంది ఆమోదించాలని అప్పుడే ఇది 'ప్రముఖ' సమస్య అవుతుందనిఅమెరికా విశ్వసిస్తున్నది. ఇదే జరిగితే కమ్యూనిస్టు చైనాకుసభ్యత్వం లభించదు.

ధనార్జనకంటె ప్రజాసేవ ముఖ్యం

ఆయుర్వేద రజతోత్సవ సభలో మాజీమంత్రి సలహా

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు రజతోత్సవ సభ సందర్భంలో ఓషధీ ప్రదర్శనం ఏర్పాటుచేశారు.

శ్రీ ఆకొండి రామమూర్తి (ఆ. సం. సహాయకార్యదర్శి) ధన్వంతరి పూజ చేశారు. డాక్టర్ ఎ. బి. వాగేశ్వరరావు (శాసన సభ్యుడు) ఆయుర్వేద పతాకారోహణచేస్తూ - రాబడి ప్రధానంగా ఎంచక వ్యాధి పీడితుల బాధల తొలగించడమనే పరమధ్యేయంతో సేవచేయుట, వైద్యులవలంబించవలసిన ప్రధాన కర్తవ్యమని, అనాదినుంచీ-వచ్చే యీ ధర్మాన్ని విస్మరించరాదనీ ఉద్బోధించారు. స్వర్గీయ కళావెంకటరావు ఆరోగ్య మంత్రిగా ఆయుర్వేదం పట్ల చూపించిన ఆసక్తి ప్రస్తుత మంత్రి శ్రీ పి.వి. రాజుగారికి లేకపోయినా సంఘంగా నిజ్జష్టిచేస్తే వినిపించుకునే విజ్ఞత వున్నదిగనుక సంఘటితంగా కృషి చేయమని హెచ్చరించారు.

భిషగ్రత్న డాక్టర్ ఆదంట లక్ష్మీపతి మహాసభకు ప్రారంభం చేశారు. శ్రీ పోతూరి సీతారామారావు (ఆహ్వాన సంఘాధ్యక్షులు) స్వాగతం చెప్పారు.

(ఈ వివరాలను గత సంచికలోని ప్రచురించాము)

రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ గవర్నరు శ్రీ భీమసేనసచార్, గవర్నరు శ్రీ వి. వి. గిరి, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీ పి.వి. జి.రాజు శ్రీ కల్లూరి చంద్రమౌళి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్ రాజు, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎ. ఎల్. నారాయణ ప్రభృతులు సందేశాలపంపారు.

Printed by K. R. Pattabhiram, B.A., at the "Deccan Chronicle Press" 36, Sarojini Devi Road, Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors. Editor: P. Nageshwara Rao.